RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 257 బుధవారం 16 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## తెలంగాణలో కొలువుల జాతర!



2లో

- త్వరలో 20 వేల పోస్టుల భర్తీకి ప్రభుత్వం సమాయత్తం!!
- నోటిఫికేషన్లకు తెలంగాణ సర్కారు సమాయత్తం
- 20 వేల పోస్టుల భర్తీకి అవకాశం
- నెలాఖరులోగా ప్రక్రియ ప్రారంభం
- త్వరలో ఖాళీల గుర్తింపు

## గీత దాటితే ఊరుకునేది లేదు



- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్
- శంషాబాద్ నోవాటెల్ వేదికగా కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో సీరియస్ అయ్యారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శంషాబాద్?లోని నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో సీఎం పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల ముందు మాట్లాడారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని తెలిపారు.ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదు : మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠాన నిర్ణయమే ఫైనల్ అంటూ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగంలేదన్నారు. జనంలోకి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించి ప్రభుత్వ - మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం



2లో

- నోవాటెల్ హోటల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్న లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య
- 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో సమస్య
- డోర్లు వేయకముందే 2 అడుగుల మేర కిందకు జారడంతో వెంటనే సీఎం సెక్యూరిటీ, హోటల్ సిబ్బంది అప్రమత్తం

## మే 2కు వాయిదా పడిన మోదీ అమరావతి పర్యటన!



2లో

అమరావతి రీ స్టార్ట్ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఆహ్వానించిన ప్రభుత్వం

## జగన్ రెచ్చగొడుతున్నారు



- సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపాటు
- ఎస్వీ గోశాల, పాస్టర్ ప్రవీణ్, వక్ఫ్ బిల్లుపై మతాలను రెచ్చగొడుతున్నారు
- రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదు

సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించారు. కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపడ్డారు. తిరుపతి గోశాల అంశం, పాస్టర్ ప్రవీణ్ - మిగతా 2 లో

## 'స్వయంప్రతిపత్తి' కోసం తమిళనాడు



2లో

- స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం
- తమిళనాడు స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీ
- గవర్నర్ ఆర్ఎన్ రవితో విభేదాల వేళ తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపణ

## ఏపీ కేబినెట్ సమావేశం

- పలు కీలక అంశాలపై చర్చ
- సచివాలయంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- సీఆర్డీఏ 46వ అథారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలపనున్న మంత్రివర్గం



2లో

## మొదటిపేజీ తరువాయి

# ఏపీ కేబినెట్ సమావేశం



అమరావతి సచివాలయంలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. సీఆర్డీఏ 46వ ఆథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. అమరావతి నిర్మాణం కోసం అవసరమైన నిధులు సమీకరించుకునేందుకు సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతి ఇవ్వనుంది. రాజధాని పరిధిలో 92 పనులకు గాను 65 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది.నూతన అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్ దక్కించుకున్న సంస్థలకు పనులు కేటాయించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దాదాపు 30,667 కోట్లు పెట్టుబడులు, 32,133 ఉద్యోగాలు వచ్చే ప్రతిపాదనలకు ఆమోదం తెలియజేయనున్నారు. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపు చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఎస్సీ వర్గీకరణ నివేదిక పైనా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సాయంత్రం పర్సెప్షన్ ట్రాకింగ్?పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేయనున్నారు.

# నోవాటెల్‌లో సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం



సీఎం రేవంత్ రెడ్డి నోవాటెల్‌లో జరుగుతున్న కాంగ్రెస్ సీఎల్పీ సమావేశానికి వెళ్తున్న క్రమంలో హెూటల్ లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య ఏర్పడింది. సీఎం అందులోనే ఉండటంతో అందరూ టెన్షన్ పడ్డారు. లిఫ్ట్ ఆగాల్సిన చోటుకంటే రెండు అడుగులు కిందకు దిగింది.ఓవర్ వెయిట్ కారణంతోనే : 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో సమస్య వచ్చినట్లు హెూటల్ సిబ్బంది తెలిపారు. లిఫ్ట్ డోర్లు వేయకముందే 2 అడుగుల మేర కిందకు జారడంతో వెంటనే సీఎం సెక్యూరిటీ, హెూటల్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. లిఫ్ట్ ఓపెన్ చేసి సీఎంను సెకండ్ ఫ్లోర్?కు పంపారు. తరువాత వేరే లిఫ్ట్?లో ముఖ్యమంత్రిని తరలించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# మే 2కు వాయిదా పడిన మోదీ అమరావతి పర్యటన!

అమరావతి రీ స్టార్ట్ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఆహ్వానించిన ప్రభుత్వం ఆయన అపాయింట్‌మెంట్ కోసం ఎదురు చూస్తోంది. ఈ నెలలోనే ఇప్పటికే ఆ ప్రోగ్రాం పూర్తి చేయాల్సి ఉంది.ఎప్పటి నుంచో ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. మోదీ చేత ఆ ప్రారంభం ఏదో చేయిస్తే పనులు .. రీస్టార్ట్ చేయవచ్చని అనుకుంటున్నారు. ఇప్పటికే దాదాపుగా నలభై వేల కోట్ల రూపాయలకుపైగా విలువైన పనుల్ని కాంట్రాక్టర్లకు ఇచ్చారు.అయితే మోదీ ఏపీకి రావాలంటే చాలా సమీకరణాలు ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల ఓపెనింగ్, శంకుస్థాపనలు చూసుకోవాల్సి ఉంటుంది. అలాంటి కార్యక్రమాలను సమన్వయం చేసుకోవడానికి తేదీ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికి మే రెండో తేదీ ఖరారు అయినట్లుగా మంత్రి నారాయణ ప్రకటించారు. అయితే అది ఫైనలా కాదా అన్నది మాత్రం.. ముందు ముందు క్లారిటీ వస్తుంది.అమరావతిలో పనులు ప్రారంభించడానికి కాంట్రాక్టులు పొందిన సంస్థలు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నాయి. కావాల్సిన మౌలిక సదుపాయాలను అమరావతికి తరలించుకుంటున్నాయి. భారీ యంత్రాలతో పనులు చేయనున్నారు. అలాగే మ్యాన్ పవర్ ను సమీకరించుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మూడేళ్లలో కోర్ క్యాపిటల్ నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మోదీ రీస్టార్ట్ చేసిన వెంటనే పనులు అధికారికంగా పరుగులు పెట్టనున్నాయి. అమరావతికి నిధుల సమస్యే లేదు.

# ఈ ఏడాది వానలే వానలు



భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం చల్లటి కబురు చెప్పింది. మన దేశంలో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని పేర్కొంటూ అంచనాలను విడుదల చేసింది. ఈదఫా మొత్తం వర్షాకాలం సీజన్‌లో 'ఎల్ నినో' తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మంగళవారం దిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. "జూన్ నుంచి సెప్టెంబరు వరకు నాలుగు నెలల పాటు వర్షాకాలం ఉంటుంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీర్ఘకాలిక వర్షపాత సగటు 87 సెంటీమీటర్లు. ఇందులో దాదాపు 105 శాతం మేర సగటు వర్షపాతం ఈసారి వానాకాలం సీజన్‌లో కురవొచ్చు" అని ఆయన తెలిపారు. "ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదు" అని మృత్యుంజయ్ మోహపాత్ర చెప్పారు.

**జూన్ వరకు వడగాలుల దడ :**ఇప్పటికే దేశంలోని చాలా ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. వాటి వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నెల (ఏప్రిల్) నుంచి జూన్ వరకు వడగాలుల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని ఐఎండీ నిపుణులు అంటున్నారు. దీనివల్ల ప్రభావిత ప్రాంతాల్లోని విద్యుత్ గ్రిడ్‌ల పనితీరుకు ఆటంకం కలగొచ్చు. నీటి కొరత సమస్య ఏర్పడొచ్చు. భారత వ్యవసాయ రంగానికి వర్షపాతమే ప్రధాన ఆధారం.

**రైతన్నలకు పండుగ లాంటి వార్త :** నేటికీ భారత్‌లోని దాదాపు 42.3 శాతం మంది జనాభాకు ప్రధాన జీవనాధారం వ్యవసాయ రంగమే. మనదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో 18.2 శాతం వాటా వ్యవసాయ రంగం నుంచే సమకూరుతోంది. దేశంలోని పంట సాగు భూముల్లో దాదాపు 52 శాతం వర్షాధార ప్రాంతాల్లోనే ఉన్నాయి. వర్షాలు కురిస్తే రిజర్వాయర్లు నిండుతాయి. వాటి నుంచే ప్రజలకు తాగునీటిని సప్లై చేయడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు జలాలను పంపిణీ చేస్తారు. అందుకే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుంది అనేది రైతన్నలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద శుభవార్త. ఆందోళనకర అంశం ఏమిటంటే, మన దేశంలో ఏటా వర్షాకాలం(నాలుగు నెలల కాలం)లో వర్షాలు కురిసే రోజులు క్రమంగా తగ్గుతున్నాయి. ఇక ఇదే సమయంలో అతి తక్కువ రోజుల్లో అతిభారీ వర్షాలు కురిసే ఘటనలు పెరుగుతున్నాయి. ఫలితంగా వరద బీభత్సం ఏర్పడి ఎంతో నష్టం వాటిల్లుతోంది. వాతావరణ మార్పుల వల్లే ఈ వైపరీత్యాలు జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# గీత దాటితే ఊరుకునేది లేదు

### మొదటిపేజీ తరువాయి



ప్రతిష్ఠను పెంచాలన్నారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.సన్నబియ్యం పథకం ఒక అద్భుతం : ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కొన్ని సమస్యలకు తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని సీఎం పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుతమని ఆనాడు రూ.2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండే పథకమని సీఎం వివరించారు. భూ భారతిని రైతులకు చేరవేయాలన్నారు. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆదర్శంగా నిలిచిందని క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ధిదారులకే అందాలని దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వారికి శాశ్వత పరిష్కారం చూపాం : కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించామన్న సీఎం విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చామని ఇది ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని వెల్లడించారు. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు.విష ప్రచారం చేస్తున్నారు : హెచ్‌సీయూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్?తో ఒక అబద్ధపు ప్రచారం చేసిందని, ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీజేపీ, బీఆర్?ఎస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుందని మనం ఎంత మంచి చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదన్నారు. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు.తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోంది : మీ నియోజకవర్గంలో ఏం కావాలో ఒక నివేదిక తయారు చేసుకోవాలని ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆ పనులను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. నిన్న మొన్నటి వరకు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారని ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారన్నారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి,బిక్కిరి అవుతున్నారని తెలిపారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు రాయబోతోందన్నారు.దేశంలో తెలంగాణ మోడల్?పై చర్చ జరుగుతోందని తెలిపారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్?ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయన్నారు. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సన్న బియ్యం మన పథకం మన పేటెంట్, మన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# తెలంగాణలో కొలువుల జాతర!

### మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కీలకమైన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికావడంతో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల జారీకి తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. టీజీపీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక సంస్థల ద్వారా పోస్టులను భర్తీ చేయనుంది. ఈ నెలాఖరులోగా ఉద్యోగ ప్రకటనల జారీ ప్రక్రియను మొదలుపెట్టాలని సర్కారు యోచిస్తోంది. వివిధ విభాగాల్లో ఖాళీల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేసి, నియామకాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయనుంది. దాదాపు 20 వేల పోస్టులకు నియామక ప్రకటనలు(రిక్రూట్?మెంట్ నోటిఫికేషన్?) వెలువడే అవకాశాలున్నట్లు ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఉద్యోగ ఖాళీలు గుర్తించనున్న ప్రభుత్వ యంత్రాంగం : రాష్ట్రంలో ప్రభుత్వ కొలువుల భర్తీకి ఏటా క్యాలెండర్(జాబ్? క్యాలెండర్) ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 2024-25 ఏడాదికి ఉద్యోగ క్యాలెండర్?ను జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా



సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు కొత్త నోటిఫికేషన్లు జారీ చేయబోమని సర్కారు స్పష్టం చేసింది. దీంతో గత ఏడాది సెప్టెంబరు నుంచి వెలువడాల్సిన ఉద్యోగ నియామక ప్రకటనలు నిలిచిపోయాయి. దీంతో జాబ్ క్యాలెండర్ ప్రక్రియ తాత్కాలికంగా ఆగిపోయింది. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ నెల 14 నుంచి వర్గీకరణ అమల్లోకి వచ్చింది. వర్గీకరణ పూర్తికావడంతో ప్రభుత్వం ఖాళీల గుర్తింపు ప్రక్రియను మొదలుపెట్టనుంది. రెండు, మూడు రోజుల్లో పలు విభాగాల అధికారులు సమావేశమై ఉద్యోగ ఖాళీలు గుర్తించనున్నారు.కనీసం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేసే అవకాశం : కనీసం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలన్న లక్ష్యంతో సర్కారు ఉంది. ఆర్టీసీ, వైద్య విభాగాల పరిధిలోనే దాదాపు 10 వేల వరకు పోస్టులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్‌నర్సులు, ఫార్మాసిస్టులు కలిపి దాదాపు ఐదు వేల ఖాళీలు ఉన్నాయి. ఇంజినీరింగ్ విభాగాల్లోనూ 2-3 వేల వరకు ఖాళీలు ఉన్నట్లుగా సమాచారం. కొన్ని పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు కమిషన్‌కు చేరినట్లుగా తెలిసింది. మరో గ్రూప్-1 నోటిఫికేషన్ జారీకి పోస్టులను ప్రభుత్వం గుర్తిస్తోంది. గురుకుల, ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు భారీగా ఉన్నాయి. గత గురుకుల నియామక ప్రక్రియలో దాదాపు రెండు వేల వేల పోస్టులు బ్యాక్‌లాగ్‌గా మారాయి. గ్రూప్-4 స్థాయి ఉద్యోగాలతో పాటు పోలీసు విభాగంలోనూ భారీగా ఖాళీలున్నట్లుగా ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# 'స్వయంప్రతిపత్తి' కోసం తమిళనాడు

### మొదటిపేజీ తరువాయి



గవర్నర్ ఆర్ఎన్ రవితో విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు స్వయంప్రతిపత్తి కోసం చర్యలను సిఫార్సు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎం స్టాలిన్ అసెంబ్లీలో ప్రకటన చేశారు. రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపించారు.సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రాష్ట్ర స్వయంప్రతిపత్తిని నిర్ధారిస్తుంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాన్ని వివరంగా పరిశీలిస్తుంది. జనవరి 2026లో తన మధ్యంతర నివేదికను సమర్పిస్తుంది. ఈ కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి అశోక్ వర్ధన్ శెట్టి, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఎం. నాగనాథన్ సభ్యులుగా ఉంటారు. సిఫార్సులతో కూడిన తుది నివేదికను ఈ కమిటీ రెండేళ్లలో సమర్పించనున్నట్లు స్టాలిన్ తెలిపారు.

**'నీట్ పరీక్షను వ్యతిరేకిస్తుంటాం'**

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ కమిటీ పరిశోధన చేసి సిఫార్సులు చేస్తుందని స్టాలిన్ పేర్కొన్నారు. అలాగే నీట్ పరీక్ష, త్రిభాషా విధానంపై కేంద్రం అనుసరిస్తున్న తీరుపై విమర్శలు గుప్పించారు. నీట్ కారణంగా చాలా మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. నీట్ పరీక్షను నిరంతరం వ్యతిరేకిస్తూనే ఉంటామని తెలిపారు.

**త్రిభాషా విధానంపై విమర్శలు**

త్రిభాషా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం తమపై హిందీని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తోందని స్టాలిన్ ఆరోపించారు. తమిళనాడు సర్కార్ జాతీయ విద్యా విధానాన్ని తిరస్కరించినందున, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన రూ. 2500 కోట్లు నిధులను ఆపేసిందని విమర్శించారు. విద్యను ఉమ్మడి జాబితాకు మార్చడానికి అనుమతించే 42వ రాజ్యాంగ సవరణను రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర జాబితాలో విద్య ఉండాలని డిమాండ్ చేశారు.

**గవర్నర్ వర్సెస్ తమిళనాడు సర్కార్**

బిల్లుల ఆమోదంపై గవర్నర్, తమిళనాడు ప్రభుత్వం మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుతో స్టాలిన్ సర్కార్?కు ఉపశమనం లభించింది. పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని న్యాయస్థానం స్పష్టం చేసిన నేపథ్యంలో వాటికి చట్టబద్ధమైన హెూదా కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్ రిలీజ్ చేసింది. ఈ పరిణామాల వేళ రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీని ఏర్పాటు చేస్తూ స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# జగన్ రెచ్చగొడుతున్నారు



### మొదటిపేజీ తరువాయి

మరణం, వక్ఫ్ బోర్డు బిల్లు అంశాలతో 3 మతాలను రెచ్చకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఖరి ఎలా ఉందో కళ్లముందు కనిపిస్తోందన్న సీఎం ఆ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతూనే ప్రజల్ని చైతన్య పరచాలని మంత్రులకు చెప్పారు.అధికారుల అవినీతిపై తరచూ చర్చ జరుగుతుండటం సీఎం చంద్రబాబు కేబినెట్‌లో ప్రస్తావించారు. రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదని స్పష్టం చేశారు. ఏ శాఖ పరిధిలోని మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార భరోసా అమలుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఎలాంటి గందరగోళం ఉండకూడదు: మనం తీసుకునే రాజకీయ నిర్ణయాల్లో ఎలాంటి గందరగోళం ఉండకూడదని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు ఏది మంచో అదే నిర్ణయాన్ని మనం తీసుకుంటున్నామని వెల్లడించారు. వైఎస్సార్సీపీ వక్ఫ్ బోర్డ్ బిల్లు అంశంలో 3 రకాలుగా వ్యవహరించిందని తెలిపారు. పార్లమెంట్?లో ఒకలా, రాజ్యసభలో మరోలా, కోర్టులో మరోలా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ నేతల రాజకీయ కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండకడుతూనే, మనం తీసుకున్న నిర్ణయాల్లో ఎలాంటి గందరగోళం లేకుండా చూసుకోవాలని మంత్రులకు స్పష్టం చేశారు.ఏపీని తొలిస్థానంలో నిలపడమే లక్ష్యం: అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలపడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు తాను ముఖ్యమంత్రిగా ప్రయాణం మొదలుపెట్టిన రోజులను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో బెంగళూరు తొలిస్థానంలో ఉండగా హైదరాబాద్‌ను రెండో స్థానానికి తీసుకొచ్చామని అన్నారు. అప్పట్లో తాము తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే నేడు హైదరాబాద్ అన్ని రంగాల్లో ముందుందని అన్నారు. వృద్ధి రేటులో ఇప్పుడు ఏపీ రెండోస్థానంలో ఉందని దీన్ని తొలిస్థానానికి తీసుకెళ్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి



**నర్సంపేట తెలంగాణ సేన :** గుడిసెల వాసుల హక్కుల కోసం ఈనెల 21నవరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా ప్రదర్శనర్యాలీని విజయవంతం చేయండి లి22వరోజుకుచేరిన రిలే దీక్షలో ప్రతిజ్ఞ చేస్తున్న గుడిసె వాసుల ఉద్యమకారులు 15/4/2025 మంగళవారం రోజున నర్సంపేట టౌన్ పాత ఎంఆర్ఓ ఆఫీస్ ఆవరణలో నేటికీ22వ రోజు కుచేరినరిలే నిరాహార దీక్షలు దీక్షలకుసభాధ్యక్షులుగా జలగంరమేష్ జిల్లా అధ్యక్షులు వ్యవహరించగా. ముఖ్య అతిథులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అందెరవి%ణదీణూూ% ప్రజా దండోరా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు తడుగులవిజయ్మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు 22వరోజుకుచేరినరిలే నిరాహార దీక్షలు ప్రారంభించి దీక్షలు ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలు సుదీర్ఘ భూ పోరాటం గుడిసెల ప్రజల పక్షాన ఉద్యమం కొనసాగుతుంది వరంగల్ రోడ్డు లోని 813 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో నిలువ నీడలేనినర్సంపేట నియోజకవర్గంలోని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల నిరుపేదలు గూడు లేని వారికి గూడు కోసం 813 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసినారు. వారి పక్షాన ఎంఎస్పీపార్టీ డి పి టి పి ఎస్ ఉద్యమం చేస్తుంది నాలుగు సంవత్సరాలుగా గుడిసెల కోసం భూ పోరాట ఉద్యమం ప్రయాణంలో. అడ్డంకులు అవరోధాలు కష్టాలు, నష్టాలు నిందలు ఎన్ని ఎదురైనా వాటన్నిటిని తట్టుకొని గుడిసెల హక్కులే మానవ హక్కులను నిల్వనీడలేనిప్రజలకోసం గుడిసెల పోరాటం పేదల అంబేద్కర్ నగరంలోనిగరీబ్ బస్తిప్రజల కోసం హక్కుల కోసం రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. అంబేద్కర్ నగర్ గరీబబస్తి కి కరెంట్ ఇంటి నెంబర్లు రోడ్లు నీళ్ల సౌకర్యం కల్పించారు గుడిసెలు వేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి వారికి పట్టాలి అనే డిమాండ్స్ తో నర్సంపేట పాత ఎంఆర్ఓ లిఆఫీస్ ఆవరణలో 22 రోజులు రిలే నిరాహార దీక్ష కొనసాగించడం జరుగుతుంది. దీక్షలకు సంఘీభావం ప్రజాసంఘాలువామపక్షపార్టీలు %మీూ% పార్టీలు రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. గుడిసె వాసులహక్కులే మానవ హక్కులను ఈనెల 21నవరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంప్రజాప్రదర్శన ర్యాలీ విజయవంతం చేస్తామని విలువనీడలేనిగుడిసెవాసులుప్రతిజ్ఞ చేయడం జరిగింది. దీక్షలో కూర్చున్న ఉద్యమ ప్రతినిధులు సదన్న. రత్నం. సుధాకర బిక్షపతి. యాకోబు. చారి గుంపుల మాలతి లత ప్రమీల లలిత విజయ సారమ్మాలభాగ్యమ్మ కుమార్ తదితరులుపాల్గొన్నారు.

# ఆదివాసీ తెగలను వర్గీకరణ చేయాల్సిందే..!

**రాంజీ గోండు స్ఫూర్తిగా తీసుకొని నిర్మల్ గడ్డ నుండే ఉద్యమబాట**

**వలసవాద లంబాడలను తొలగించాలి..?**

**లంబాడాలు ఎస్టీలు అవుతారా..?**

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**

**నిర్మల్: ఏప్రిల్ 15: తెలంగాణ సేన న్యూస్ :** ఆదివాసి తెగలను వర్గీకరణ చేసి ఉప తెగలకు న్యాయం చేయాల్సిందేనని, ఎస్టి తెగలలో రెండు తెగలు మాత్రమే లబ్ధి పొందుతున్నాయని, రాజకీయంగా, ఉద్యోగపరంగా, ఆర్థికంగా ఆ రెండు తెగలే బలపడ్డాయని, మిగతా తెగలకు అన్యాయం జరుగుతుందని త్వరలోనే రాంజీ గోండు నివాళు లు అర్పించి ఉద్యమం ప్రారంభించినట్లు,నిర్మల్ జిల్లా నుండి వర్గీకరణ కోసం ఆదివాసి నాయక పోడు రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పోరు బాట పట్టనున్నారు. ఇప్పటికే ఉప తెగల నాయకులు సమన్వయ సమయసం ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. కొందరు రాజకీయ పబ్బం కోసం ఆదివాసి ఉప తెగలను ఓటు బ్యాంకుగా మనసుకుంటున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఆదివాసీ గిరిజన తెగలలో ఎంతో వెనుకబడిన తెగలు,ఉప తెగలు ఉన్నాయి. అదివాసి గిరిజన తెగలలో అనేక సమస్యలున్నాయి. పీటీజి తెగల తోపాటు ఉప తెగలు అభివృద్ధికి నోచుకోలేదు. రాజ్యాం గం కల్పించిన హక్కుల ప్రకారం ఆదివాసులు సరైన రీతిలో లబ్ధి పొందలేకపోయారు. వలసవాద లంబా డాలను ఆదివాసిలలో కలిపి ప్రభుత్వాలు ఆదివాసులను పూర్తిగా అన్యాయానికి గురిచేసాయి. షెడ్యూల్ ఏరియాలలో కనీసం చట్టాలు అమలు చేయకపోవడం, గిరిజనేతరులు ఆదివాసీల భూములను అక్రమించుకొని, చట్టాలు ఉల్లంఘించి అక్రమంగా దోచుకుంటున్నా ప్రభుత్వాలు రాజకీయ లబ్ధి కోసం వారిని పట్టించుకోలేదు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల అసలైన ఆదివాసులకు నష్టం జరిగే పరిస్థితి నెలకొంది. 1976లో అమల్లోకి వచ్చిన షెడ్యూల్ కులాలు ,షెడ్యూల్ తెగల ఆదేశాల సవరణ చట్టం ప్రకారం షెడ్యూల్ తెగల జాబితా ప్రకారమే వర్గీకరణ చేస్తే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. 1956వ సంవత్సరంలో అదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ లో బహుళార్థసాదక గిరిజన అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారు. అలాగే వరంగల్ జిల్లాలోని నర్సంపేట విశాఖపట్నంలోని అరకు పాడేరు లో కూడా ప్రారంభించారు. రెండో పంచవర్ష క ప్రణాళికా వ్యూహం ఫలితాలు సంతృప్తికరంగా ఉండడంతో మరింత విస్తరింపజేశారు. గిరిజన ప్రాంతాలలో గిరిజన అభివృద్ధి ఏజెన్సీని ఏర్పాటు చేసి ఆదివాసుల అభివృద్ధికి మరింత కృషి చేశారు. 1974, 75 సంవత్సరంలో గిరిజన ఉప ప్రణాళికను రూపొందించి. అభివృద్ధి పనులు అందే విధంగా ఆనాటి ప్రభుత్వాలు కృషి చేసినప్పటికీ కొన్ని రాజకీయ పార్టీలు అవసరాల నిమిత్తం ఓటు బ్యాంకు వలస వాద లంబాడాలను ఎస్టీ తెగలలో చేర్చి ఆదివాసుల ఉసురుతీస్తున్నారు. 1976లో జనతా ప్రభుత్వం ఎమర్జెన్సీ పరిపాలన తీసుకువచ్చి ఇందిరా గాంధీ ఓటు బ్యాంకు నిమిత్తం లంబాడాలను విద్యను అభ్యసించేందుకు ఎస్టీలలో చేర్చారు. కానీ దాన్ని ఆసరా చేసుకోని ఆదివాసులకు వచ్చే అన్ని విధాల అభివృద్ధి పలాలను ఒక లంబాడ జాతి మాత్రమే లబ్ధి పొందుతూ రాజ్యాంగ పరంగా, రాజకీయ, ఉద్యోగ పరంగా అధికారికంగా బలమైన శక్తిగా ఎదిగి ఈరోజు ఆదివాసిలలోని 9 తెగలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నా ప్రభుత్వలకు కళ్ళు కానిపించడం లేదా.. జనాభా ప్రాతిపాదికంగా రిజర్వేషన్లు చేస్తే నష్టపోయేది ఆదివాసీ గిరిజనులు మాత్రమే, 1976లో ఆ లంబాడాలను కలిపే ముందు జనాభా ఎంత శాతం ఉందో ఆ నిష్పత్తి ప్రకారమే, వర్గీకరణ రిజర్వేషన్లు కల్పిస్తారా..? లేక మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్ నుండి వలస వచ్చిన లంబాడాలను కూడా జనాభా లెక్కల్లోకి తీసుకొని రిజర్వేషన్లు అమలు చేస్తారా..? ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం ఆదివాసి తెగలలో అలజడి సృష్టించే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని చెప్పాలి. ఆనాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లకు లంబాడా వలసవాదులు పెరిగి, ఇప్పుడు 20 లక్షల జనాభాగా చూపించడం దేనికి సంకేతము ప్రభుత్వం గమనించాలి. రాబోయే రోజులలో తెలంగాణను పరిపాలించే దిశగా లంబాడాలు అడుగులు వేస్తున్న సందర్భంలో సుప్రీంకోర్టు తీర్పు వారికి మరింత బలం చేకూర్చిందా అనే ఆలోచన వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో 9 తెగల పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకుంటే మరింత



ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి. 2011 జన గణన ప్రకారం కూడా జనాభా లెక్కలు తప్పుడు లెక్కలు వస్తున్నాయి. ఒక ఆదిలాబాద్ జిల్లాలోని గోండు, నాయకపోడు తెగలు రెండు లక్షల 50 వేల పైగా ఉంటాయి. నాయకపోడు తెగ తెలంగాణలోని 9 జిల్లాలలో ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం గోండు, నాయకపోడు తెగలు రెండు లక్షల 97 వేల 831 రాష్ట్ర వ్యాప్తంగా చూపడం ఈ లెక్కలు పూర్తిగా తప్పిదమే. కోయ నాలుగు లక్షల 80 వేల 391, కోలం 44 వేల 800 లు, ఎరుకల 1,44,000, ఒక లంబాడ 20 లక్షల 46 వేల జనాభా చూపడం ఈ జనాభా లెక్కల ప్రకారం చూస్తే ప్రభుత్వ లెక్కలన్నీ తప్పుల తడకగానే కానస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం 31 లక్షల 79000, అయితే 2014 జనాభా ప్రకారం 36 లక్షల 44 వేల జనాభా అంటే ఏ తెగ జనాభా పెరిగింది.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన చేసిన సర్వేలలో ఏ తేగ జనాభా లెక్కలను ప్రభుత్వం ప్రకటించాలి. ఆదివాసి సంఘాల ప్రతినిధులను, మేధవలను పిలిచి, వీధి విధానాలపై మాట్లాడి ఆదివాసి తెగలను వర్గీకరణ చేయాలని, అప్పుడే ఆదివాసి తెగలకు న్యాయం జరుగుతుందని, ఆదివాసి ఉద్యమం ప్రారంభం కాకముందే ప్రభుత్వం ముందు రావాలని కోరుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఆదివాసి ఉప తెగలు కార్యాచరణ మొదలు చేయనున్నట్లు తెలుస్తుంది.

**వర్గీకరణకై నాయకపోడ్ల పోరుబాట**

భారతదేశంలోని ఎనిమిది రాష్ట్రాలలో ఉన్న ఆదివాసి నాయకపోడ్ల కు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, ఆయన రాష్ట్రాలలో ఉన్న నాయక పోడు నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు, అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న ఉప తెగలతో సమావేశము ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. ఉప తెగలు ఏకమైతే మరోసారి ఆదివాసి ఉద్యమం తీవ్ర స్థాయికి చేరనుంది. కొందరు రాజకీయం గా పబ్బం గడుపుకునేందుకు అప్పుడప్పుడు తిరమీదికి వస్తు, ఉప తెగలకు రాజకీయంగా తొక్కేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే జరుగుతే ఆదివాసి పేరుతో చేస్తున్న రాజకీయం చేస్తున్న నాయకులకు ముచ్చటలు పట్టించనున్నారు. ఇప్పటికైనా ఉప తెగలకు ప్రధ్యానత ఇవ్వాలని, లేదంటే ఎవరు దారి వారిదే అని అంటున్నారు. ఇక ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

# రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజక వర్గం కైలాసపురంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అర్చకులు శ్రీ రేణుక ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో రేణుకాంబ దేవాలయం ప్రాగణంలో మంగళవారం అమ్మవారికి చైత్ర వాసం మంగళవారం పురస్కరించుకొనిప్రత్యేక అభిషేకాలు అర్చన నిర్వహించడం జరిగినది అదేవిధంగా భక్తులకు హైదరాబాద్ వాస్తవ్యులు ఉప్పల్ సత్య నగర్ కాలనీ అభయాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులునాగులూరి అశోక్ గుప్తా సుజాతగార్ల గోల్డ్ డ్రాప్ డిస్ట్రిబ్యూటర్ హైదరాబాద్ వాస్తవ్యులు నాగులూరి భార్గవ్ బావనఆధ్వర్యంలోఅన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో బాన్సువాడ వాస్తవ్యులు సాయి స్వరూప ఇండస్ట్రీస్ సభ్యులు కొట్టూరి సాయి స్వరూప్ ధర్మపత్ని భావన గుప్తా గార్లు ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగినది. శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ నాగులూరు అశోక్ గుప్తా కిరాణా వర్తక సంఘం గజ్వేల్ అధ్యక్షులు సిద్ధి బిక్షపతి గుప్తా సౌజన్యంతో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన మహిళలకు కైలాసపుర క్షేత్రంలో చీరల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ వాస్తవ్యులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కమిటీ పిఆర్ఓ ఉప్పల రాజు. ఆర్యవైశ్య సంఘం రఘునాథపురం బిజ్జాల విశ్వనాథం గుప్తా నిర్మల గార్లు మార్కండేయ భక్తుడు శ్యామల కిష్టయ్య గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుజుక ఎల్లుబాయ్ రాములు కటకం కాకినాడ వాస్తవ్యులు సందీప్ అఖిల గార్లు మార్కండేయ భక్తుడు భోగ ఆమె సిద్దిపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా బాధ్యులు ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ కుకునూరు పల్లి వాస్తవ్యులు ఉప్పల రాజు. మరియు మార్కండేయ సేవాసమితి సభ్యులు కుక్కునూరు పల్లి వాస్తవ్యులు దుర్గం సంజీవులు రూపాగారుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినదికుషాయిగూడ ఆర్యవైశ్య సంఘం సభ్యులుతర్క మహేష్ సింధుజ వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాద్ పంపిణీ నిర్వహించడం జరిగినది నిజామాబాద్ జిల్లా బోధన్ గ్రామం వాస్తవిలు రాణా ప్రతాప్ క్షత్రియ సంఘం అధ్యక్షులు ఠాకూర్ ధవళ సింగ్ మరియు వారి ధర్మపత్ని భార్గవి ఠాకూర్ గారు అమ్మవారి ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగినది హైదరాబాద్ ఉప్పుగూడ చిత్రగుప్తటెం ఫుల్ అతిథిపౌండేషన్ కమిటీ అధ్యక్షులు ఠాగూర్ విక్రమ్ సింగ్ గారు మరియు వారి ధర్మపత్ని ఠాకూర్ సరిత గారు ఇట్టి పూజలో పాల్గొన్న రూ ఆలేరు మున్సిపాలిటీ లోని విజయ్ విహారాయి హైవే కౌంటి రియల్ ఎస్టేట్ డైరెక్టర్ దంతు సుబ్రహ్మణ్య శర్మ గారు ఇట్టి ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగినది.

# గ్రామాలలో తిరుగుతూ సమస్యలను పరిష్కరించండి

**సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 15 :** ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని, కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి తాగునీటి సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోవు మే , జూన్ మాసాలు వేసవి సీజన్ దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం గ్రామాలలో ప్రజలతో సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వెల్స్ ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే 2 ఆల్టర్నేట్ ఏర్పాటు చేసుకొని అవసరాన్ని బట్టి బోర్లు వేసి మోటర్లు ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ , గ్రామ పంచాయతీ ద్వారా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు. ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అవసరమైతే పల్లె నిద్ర చేసి గ్రామాలలో తిరిగి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్ల గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ పూరి గుడిసె , పై కప్పు సరిగ్గా లేని అర్హులైన నిరు పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించించారు. ఎటువంటి పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్వహించాలని ఎల్-1,ఎల్-2,ఎల్-3 జాబితాలోని కుటుంబ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. అప్లై చేసుకున్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో లోతుగా పరిశీలించాలన్నారు. అట్టి లబ్ధిదారుల జాబితా కమిటీ ఆమోదం తదుపరి సంబంధిత స్పెషల్ ఆఫీసర్ వెరిఫికేషన్ చేసి %ూ%1 ద్వారా ఆలేరు, భువనగిరి శాసన సభ్యుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను సంబంధిత ఇంచార్జీ శాఖ మంత్రి అనుమతితో అందజేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రెవెన్యూ అధికారులందరూ అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు తేవడానికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ధరణి సమస్యలు పరిష్కారంకు భూమి ఉన్న ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూధర్ కార్డులు ప్రభుత్వం అందిస్తున్నారు. ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసిన ఈ యాక్ట్ ను ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 17 నుండి 30 వరకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, ప్రజలకు అర్థం అయ్యేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కర పత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క గ్రామ సమావేశం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సమావేశాలు నిర్వహించి, ప్రజల యొక్క భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ యాక్ట్ ఉపయోగపడుతుందన్నారు. రెవిన్యూ సిబ్బంది, అధికారులు భూభారతి కార్యక్రమంలో నిమగ్నమై ప్రజలకు భూ సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ప్రజలకు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం సంబంధిత తాసిల్దార్లతో పెండింగ్ ఉన్న రేషన్ కార్డులు, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ వంటివి మీసేవ ద్వారా వచ్చినవి ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా దరఖాస్తుదారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసిన ప్రతి లబ్ధిదారులు సంబంధిత ఎంపీడీవో, మున్సిపాలిటీ లలో దరఖాస్తులు అందజేయాలని, దరఖాస్తు లేని లబ్ధిదారునికి సంబంధిత అధికారులు ఫోన్ చేసి దరఖాస్తు సమర్పించాలని లేనిచో రాయితీ వర్తింపజేయని సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,ఎస్.ఈ ఆర్ బ్ల్యూఎస్ , మిషన్ భగీరథ ఈ.ఈ కరుణాకర్ , జిల్లాలోని తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ ఓలు, హౌసింగ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ శంకర్ కు 'దళిత రత్న' అవార్డు



**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన, ఏప్రిల్ 15 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా బన్సీలాల్ పేట్ డివిజన్ కు చెందిన సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకుడు ఎర్ర విజయ శంకర్ కు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి. సుదర్శన్ బాబు, నగర అధ్యక్షుడు విజయ్ బాబు, రాపాక అశోక్, లింగం, శ్రీకాంత్ తదితరులు విజయ శంకర్ ను అభినందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు వీరాభిమాని అయిన విజయ శంకర్, రాజకీయ రంగంతోపాటు సామాజిక సేవలో కూడా అందరికీ ఆదర్శంగా నిలిచాడని వారు కొనియాడారు.

## గల్ఫ్ లో హత్యగావించబడ్డ నిర్మల్ జిల్లా వాసి కుటుంబానికి అండగా బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**విదేశాంగ మంత్రిత్వ శాఖ, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే.**

**మృతదేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చే దిశగా చర్యలు.**



**నిర్మల్: ఏప్రిల్ 15: తెలంగాణ జన న్యూస్ :** సొన్ మండల కేంద్రానికి చెందిన అష్టం ప్రేమ్ సాగర్ దుబాయ్ లో మృతి చెందడంతో, కుటుంబ సభ్యులు, మండల నాయకులు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారికి విన్నవించుకోగా, నేడు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులతో మరియు - రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ప్రేమ్ సాగర్ మృతదేహం స్వదేశానికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధికారులకు సూచించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని, వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి



**నిర్మల్: ఏప్రిల్ 15: తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా బైంసా, నిర్మల్ జాతీయ రహదారి పై సిర్గాపూర్ శివారులోని గుర్తుతెలియని వాహనం ఢీకొని డిడోలి రాజు అనే వ్యక్తి 45 అక్కడికక్కడే మృతి చెందినట్లు దిలావర్పూర్ ఎస్సై లోకం సందీప్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మహారాష్ట్రలోని హిమాయత్ నగర్ కు చెందిన వారు రాంపూర్ గ్రామంలో నివాసముంటు మేస్త్రి పని చేసే వారని, నిర్మల్ కు వెళ్లి తిరిగి రాగా సిర్గాపూర్ శివార్ ప్రాంతం బైంసా వైపు బైక్ పై వస్తున్న ఇద్దరు మేస్త్రీలను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయని తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేజీబీవీ లో "పోలీస్ అక్క" కార్యక్రమం పై సమీక్ష జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్: ఏప్రిల్ 15 : తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా లోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను పర్య వేక్షణ అధికారులుగా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ నీ నియమించి వారంలో ఒక రోజు అట్టి స్కూల్ పిల్లలతో గడపాలని చేపట్టిన ప్రోగ్రాం మీద ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆన్లైన్ లో అందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి వద్ద నుండి సమాచారాన్ని సేకరించి తదుపరి దిశానిర్దేశం చేశారు. స్కూల్ లో విద్యా ర్థిని లతో కలసి ఉండి మరియు రాత్రి వారితో బస చేయటం వల్ల వారికి దగ్గరవుతారు తద్వారా వారి సాధక బాధకాలు పంచుకోవచ్చు. తల్లి దండ్రులకు దూరంగా ఉంటూ ఉంటారు కాబట్టి విద్యార్థిని లకు ఎన్నో సమస్యలు ఉంటాయి , వాటిని వినటం వల్లనే సగం బారం తగ్గుతుందని తెలియజేసారు. వారిని మానసికంగా ఉత్తేజపరచాలని తదుపరి చదువుల నిమిత్తం సలహాలు ఇవ్వాలని తెలిపారు. భవిష్యత్తు లో మంచి ఉద్యోగం సంపాదించాలంటే ఎలా చదవాలి అనేది వారికి ఇప్పటి నుండే అలవాటు చేయాలన్నారు. ఉదయమే మానసిక ఉల్లాసం కోసం, శారీరకంగా ఉత్తేజం కోసం యోగా కూడా చేయించాలన్నారు. గత కొన్ని వారాలుగా ఈ ప్రోగ్రాం లో చురుగ్గా పనిచేస్తున్న వారిని ప్రశంసించారు. ఈ మీటింగ్ లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు అజయ్, నైలు, గోపినాథ్, మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే భూబదలాయింపులు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ : ఏప్రిల్ 15: తెలంగాణ సేన న్యూస్ :** జిల్లాలో అభివృద్ధి పనుల నిర్వహణలో అటవీ భూముల వినియోగానికి సంబంధించి ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం మేరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ భూములపై చేపట్టే అభివృద్ధి పనులకు పరివేశ్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలోనే మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగేలా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ భూముల్లో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ప్రాజెక్టులు, పంచాయతీ భవనాలు తదితర నిర్మాణాల కోసం తప్పనిసరిగా పరివేశ్ పోర్టల్‌లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ జోన్‌లో ఉంటే కేంద్ర, రాష్ట్ర వైల్డ్ లైఫ్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడానికి అటవీ శాఖ రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయంగా పని చేయాలన్నారు. అనంతరం పరివేశ్ పోర్టల్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభ పైన పట్టణ పార్టీ సన్నాహక సమావేశం కలదు



**నర్సంపేట తెలంగాణ సేన :** తేదీ: రేపు (16.04.2025) బుధవారం ఉదయం 9:30 గం:స్థలం: రాయిడి రవీందర్ రెడ్డి గారి ఇంటి వద్ద ఈ నెల 27 న వరంగల్ ఎలుకతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పైన పట్టణ పార్టీ సన్నాహక సమావేశం కలదు కావున పార్టీ శ్రేణులు,క్లస్టర్ బాధ్యులు,పట్టణ కమిటీ బాధ్యులు,వార్డు అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,మహిళా, యూత్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు హాజరు కాగలరు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ను కలిసిన బిజెపి నాయకులు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ జన్మదినం సందర్భంగా సిద్దిపేట బీజేపీ పార్టీ ఆఫీసులో ఘనంగా బైరి శంకర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని బైరి శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో బండారు మహేష్, పెండ్యాల పెండ్యాల శ్రీనివాస్, బారు అరవింద్, పంజాల వెంకట్ గౌడ్, పొట్టి లక్ష్మణ్, ఆనంద్ సాయి, దయానంద చారి, రెక్సీ గౌడ్, సిద్ధల చందు, అభి, మధు, మహిళా మోర్చ నాయకురాలు ఆలేటి సుమతి, మంతూరి మమత, చింత సరిత తదితరులు పాల్గొన్నారు.

## జలాల్‌పురం చెరువుకట్టపై బారికేడ్లు ఏర్పాటు

భూదాన్‌పోచంపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలోని జలాల్‌పురం చెరువు కట్టపై రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం బారికేడ్లు ఏర్పాటు చేశారు. గడిచిన పదిహేను రోజుల్లో రెండు కార్లు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. వరుస ప్రమాదాలు జరుగుతుండటంతో రక్షణ చర్యలు చేపట్టడం లేదంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో 'అసలే ఇరుకు.. ఆపై మలుపు' అనే శీర్షికన ఈనెల 22న సాక్షి మెయిన్‌లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రమాదాలు నివారించడానికి పోలీసులు చెరువు కట్టపై 11 భారీ బారికేడ్లు ఏర్పాటు చేశారు. అయితే తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### మైనర్ డ్రైవింగ్.. తల్లికి శిక్ష

సిరిసిల్ల క్రైం: బాలుడు వాహనం నడుపుతూ ఒకరి మరణానికి కారణమైన కేసులో.. అతని తల్లిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటనపై డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం అందించిన వివరాలివి. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రం బస్టాండ్ సమీపంలో ఈ నెల 18న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. రుద్రంగి మండలానికి చెందిన గడ్డం లక్ష్మి.. మైనర్ అయినప్పటికీ తన కొడుక్కి వాహనం ఇవ్వడం వల్ల ప్రమాదం జరిగింది. ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన కంటే రాములు (72) తీవ్రగాయాలతో మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. మైనర్‌కు బైక్ ఇచ్చిన తల్లిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమైతే.. పెద్దలు జైలుకు వెళ్లాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖుల భేటీపై దిల్ రాజు ప్రకటన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిసెంబర్ 26న చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులతో పాటు కలవబోతున్నట్లు ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ప్రకటించారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను పరామర్శించిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత చిత్రపరిశ్రమలో తీవ్ర అలజడి నెలకొంది. అయితే, సంక్రాంతికి భారీ బడ్జెట్ సినిమాలు వస్తున్న నేపథ్యంలో సీఎంతో చిత్ర పరిశ్రమ ప్రముఖులు కలవనున్నారు. సంధ్య థియేటర్ ఘటనతో బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచడం వంటివి ఉండవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో చిత్ర పరిశ్రమలోని పలువురు ప్రముఖులు ఇదే అంశం గురించి ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు గురువారం ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చిత్ర పరిశ్రమలోని ప్రముఖులతో పాటు తాను కూడా కలవనున్నట్లు దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా.. ఇండస్ట్రీ, ప్రభుత్వానికి మధ్య వారధిగా తాను ఉంటానని దిల్ రాజు అన్నారు. సంక్రాంతి రేసులో గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం వంటి భారీ సినిమాలు ఉన్నాయి.

## తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులు చలి, గట్టి వానలే

విశాఖ/హైదరాబాద్: బంగాళాఖాతంలో తీవ్ర అల్ప పీడనం కొనసాగుతోంది. దీంతో ప్రభావంతో తీరం వెంబడి తీవ్రమైన ఈదురు గాలులు వీస్తున్నాయి. ఇక, అల్ప పీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా ఏపీలో మూడు రోజుల పాటు విస్తరంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అల్ప పీడనం ప్రభావం అధికంగా ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో, పలు జిల్లాల్లో వర్షాలకు అవకాశం ఉంది. ఇదే సమయంలో దక్షిణ కోస్తా మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని ఐఎండీ హెచ్చరించింది. ఇక, అల్ప పీడనం కారణంగా తీరం వెంబడి ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇక, తెలంగాణపై కూడా అల్పపీడన ప్రభావం చూపుతోంది. దీంతో, వచ్చే రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే ఐదు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలో 2,3 డిగ్రీలు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నట్టు స్పష్టం చేసింది. తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణా వైపు శీతల గాలులు వీస్తున్నాయని ఐఎండీ పేర్కొంది. దీంతో, చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## నీట్ పీజీ అడ్మిషన్లలో జాప్యం..ఆందోళనలో విద్యార్థులు

**జీవోలు 148, 149ను రద్దు చేస్తూ**

**హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ప్రభుత్వం**

**జనవరి 7న సుప్రీంలో విచారణ**

**ఇప్పటికీ మెరిట్ లిస్ట్, ర్యాంకు కార్డులను ఇవ్వని కాళోజీ వర్సిటీ**

**కౌన్సెలింగ్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని విద్యార్థుల విజ్ఞప్తి**



హైదరాబాద్: ఇప్పటికే ఆలస్యమైన నీట్-పీజీ ప్రవేశాల అంశం సుప్రీంకోర్టు ముందుకెళ్లడంతో తెలంగాణ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ స్థానికత అంశంపై జీవోలు 148, 149ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు హైకోర్టుకు వెళ్లడంతో నవంబర్‌లో మొదలు కావాల్సిన పీజీ కౌన్సెలింగ్ ఆల స్యమైంది. ఇటీవల హైకోర్టు ఆ జీవోలను రద్దు చేస్తూ తీర్పు వెలువరించడంతో సర్కా ర్ సుప్రీంకోర్టు తలుపుతట్టింది. తెలంగాణలోని పీజీ సీట్లు తెలంగాణ విద్యార్థులకే దక్కాలని, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించాలని కోరింది. ఇది సుప్రీంకోర్టులో జనవరి 7న విచారణకు రానుంది. సుప్రీం విచారణ ముగిస్తే గానీ తెలంగాణ విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలయ్యేలా లేదు. ఇప్పటికే అఖిల భారత కోటా (ఏఐక్యూ) కింద మొదటి రౌండ్ ప్రవేశాల ప్రక్రియ పూర్తికాగా, రెండో రౌండ్ రిజిగ్నేషన్ పీరియడ్ ఈనెల 26తో ముగియనుంది. ఆ తరువాత మూడో రౌండ్ ఓపెన్ అవుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి పీజీ ప్రవేశ పరీక్ష రాసిన సుమారు 8 వేల మంది విద్యార్థుల్లో ఆందోళన పెరిగింది.

### ఫిబ్రవరి 5లోగా పూర్తికావాల్సిన ప్రక్రియ

నీట్ పీజీ ప్రవేశాలకు సంబంధించి అన్ని రకాల ప్రవేశాలను ఫిబ్రవరి 5లోగా పూర్తి చేయాలనేది నిబంధన. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాల మేరకు ప్రవేశాల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఒకవేళ జనవరి 7న సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే... అప్పటి నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించినా ఫిబ్రవరి 5లోగా పూర్తి చేయడం సాధ్యంకాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రవేశాలకు సంబంధించి మొత్తం నాలుగు రౌండ్స్ ఉంటాయి. కన్వీనర్ కోటా, యాజమాన్య కోటా, ఎన్‌ఆర్‌ఐ (సీ కేటగిరి) కోటాతోపాటు స్టే వెకెన్సీ ఉంటుంది. ఒక్కో విడతకు కనీసం వారం రోజుల సమయమివ్వాలి. ఎందుకంటే విద్యార్థికి సీటు కేటాయించిన తర్వాత వారు జాయిన్ అయ్యేవరకు ఆగాలి. అనంతరం మరోవిడత కౌన్సెలింగ్ చేపట్టాలి. ఇలా తక్కువ సమయంలోనే అన్ని రకాల కౌన్సెలింగ్‌లను ఎలా చేపడతారని మెడికోలు ప్రశ్నిస్తున్నారు. కానీ ఇప్పటివరకు వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం పీజీ విద్యార్థులకు సంబంధించిన ర్యాంకు కార్డులను గానీ, జాతీయస్థాయి మెరిట్ కార్డులను గానీ విడుదల చేయలేదు. దీంతో ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీ సీటు కోసం ఎదురు చూస్తున్న మెడికల్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా..దళిత రత్న అవార్డులు



**తెలంగాణ సేన న్యూస్ సోమవారం 14 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి ప్రేమ్ కుమార్(చిన్న)మాదిగ ఎమ్మార్పీఎస్ కమిటీ చైర్మన్ అయినటువంటి ఇటుక రాజు మాదిగ మరియు చెరుకు రామచందర్ గారి చేతుల మీదుగా దళిత రత్న అవార్డులను తీసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు ప్రేమ్ కుమార్ (చిన్న) మాదిగ దళిత ఉద్యమాల్లో ఎంతో కృషి చేస్తున్నా ఎవరికి అన్యాయం జరిగిన. నేనున్నానంటూ ప్రతి కార్య చరణకు ముందంటూ నడిపించేవారు వీరి శ్రమను గుర్తించి వీరికి దళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. గారి ఉత్సవాల సందర్భంగా భారత దేశంలోనీ అణగారిన వర్గాల ప్రజల కోసం అంబేద్కర్ గారి కృషి చేసారు. జై భీమ్ జై మందకృష్ణ మాదిగ.

# ఆ గుడిలో దేవుడు లేడు.. అయినా జనాల క్యూ!



**ఆండాలమ్మ ఆలయ నిర్మాణం**

**అనివార్య కారణాలతో ప్రతిష్టించని విగ్రహం**

**ఫొటో షూట్‌కు చిరునామాగా పురాతన ఆలయం**

**అభివృద్ధి చేస్తే పర్యాటక కేంద్రంగా మారే అవకాశం**

పెద్దపల్లి: గుడి ఉంటే దేవుడు ఉండాలి. దర్శనం చేసుకునేందుకు భక్తులు రావాలి. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాలి. కానీ, ఈ గుడిలో దేవుడిని దర్శించుకునేందుకు భక్తులు రారు. వెడ్డింగ్ ఫొటోషూట్, షార్ట్ ఫిల్మ్ షూటింగ్‌లు, పిక్నిక్‌ల కోసం వచ్చే సందర్శకులు, పర్యాటకులతోనే గుడి కళకళలాడుతోంది. ఆ గుడి ఏంటి? విశేషాలు, చరిత్ర తెలుసుకోవాలంటే పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామ పరిధిలోని ధర్మాబాద్ ప్రాంతానికి వెళ్లాల్సిందే.

### ఆండాలమ్మ గుడి కోసం..

13వ శతాబ్దంలో జైనుల కాలంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామ పరిధిలోని ధర్మాబాద్.. రాఘవాపూర్ సంస్థాన్యాదీశుల ఆదీనంలో ఉండేది. ఆయా సంస్థానాధీశులైన ఎరబాటి లక్ష్మీనరసింహారావు, ఆయన కుమారుడు లక్ష్మీకాంతరావు గుడికి అంకుర్పారణ చేసినట్లు చరిత్రకారులు, గ్రామస్తులు చెబుతున్నారు. తొలుత రంగనాయకస్వామి ఆలయాన్ని నిర్మించారు. దీనికి అనుబంధంగా 500 అడుగుల దూరంలో ఆండాలమ్మ దేవాలయం నిర్మించారు. ఈ రెండింటి మధ్య రోప్ వే నిర్మించి, దీనిద్వారా అమ్మవారిని రంగనాయకస్వామి ఆలయానికి తీసుకొచ్చి.. కల్యాణవేడుక జరిపించాలన్న ఆలోచనతో గుడి నిర్మించారు. దాని నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తి హఠాత్తుగా మృతి చెందటంతో.. ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయలేదు. అనంతరం వారి వారసులు సైతం అమ్మవారి విగ్రహం ఏర్పాటపై అంతగా ఆసక్తి చూపకపోవడంతో.. విగ్రహం లేకుండానే గుడి మిగిలిపోయింది.



### ఎత్తయిన కొండల మధ్య.. అద్భుత శిల్ప కళాసౌందర్యంతో..

దట్టమైన అడవి, చుట్టూ ఎత్తయిన పచ్చని కొండల నడుమ గుడి దర్శనమిస్తోంది. ప్రధాన గోపురంలో అమ్మవారు, గర్భగుడికి ఇరువైపులా దేవతామూర్తుల కోసం ప్రత్యేక గదులు, అందమైన మండపం నిర్మించారు. గోపురంపై జీవకళ ఉట్టిపడేలా చెక్కిన శిల్పాలు ఆకట్టుకుంటాయి. మండపానికి కొద్దిదూరంలో ఆలయానికి మరింత శోభను తీసుకొచ్చేలా విశాలమైన స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. అయితే, దేవత విగ్రహం లేకపోవడం, రంగనాయకుల స్వామి గుడి పరిధిలోని 439 ఎకరాల దేవాదాయ భూములు కాలక్రమంలో అన్యాక్రాంతమవడంతో.. ఈ గుడిని పట్టించుకునే వారు కరువయ్యారు. ఇటీవల పల్లె ప్రకృతివనం కార్యక్రమంలో ఆండాలమ్మ గుడిచుట్టూ ఉన్న మూడెకరాల్లో మొక్కలు నాటి పార్క్ ఏర్పాటు చేశారు. దీంతో పురాతన ఆలయాన్ని చూసేందుకు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరిగిపోతోంది. ఈ ప్రదేశం వెడ్డింగ్, షార్ట్ ఫిల్మ్ షూటింగ్‌ల చిరునామాగా మారింది.

### అభివృద్ధి చేయాలి

మా తాతల కాలంలో రాఘవపూర్ సంస్థానాదీశులైన ఎరబాటి లక్ష్మీనరసింహారావు ఆండాలమ్మ గుడి నిర్మించాడు. విగ్రహ ప్రతిష్ఠ సమయంలో.. ఎవరో చనిపోవడంతో అలాగే ఉండిపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం గుడిని అభివృద్ధి చేస్తే బావుంటుంది.

**అందె పోచమల్లు, గ్రామస్తుడు**

### అరకొర సౌకర్యాలు

ప్రాచీన సంస్కృతి, శిల్పకళ ఉట్టిపడేలా గుడి నిర్మించారు. అనివార్య కారణాలతో ఆండాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ చేయలేదు.



ప్రస్తుతం అరకొర సౌకర్యాలు ఉన్నాయి. అయినా, వెడ్డింగ్, షార్ట్ ఫిల్మ్‌ల కోసం తెలుగు రాష్ట్రాల నుంచి సందర్శకులు, దర్శకులు వస్తున్నారు. ఈ గుడితోపాటు పక్కనే ఉన్న రంగనాయకులస్వామి ఆల యం, సబ్బితం జలపాతం, రామగిరి ఖిలాతో టూరిజం సర్క్యూట్ నిర్మించి, అభివృద్ధి చేస్తే బాగుంటుంది.

## వంటావార్పు కార్యక్రమం నిర్వహించిన ట్రిపుల్ ఐటీ బాసర కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు



**బాసర తెలంగాణ సేన ఏప్రిల్ 15 :** నిర్మల్ జిల్లా బాసర ట్రిబుల్ ఐటీ ద్వారం ముందు వంట వార్పు కొనసాగించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని ట్రిబుల్ ఐటీ బాసరలో చేస్తున్న నిరసన కార్యక్రమం ఏడవ రోజుకు చేరింది. ఈరోజు నిరసన కార్యక్రమంలో భాగంగా వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, యూనివర్సిటీల అభివృద్ధికి బాటలు వేసిన మమ్మల్ని నిర్లక్ష్యం చేయకుండా రెగ్యులరైజ్ చేసి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, అజయ్, ఖలీల్, రమాకాంత్, డాక్టర్ అజయ్, డాక్టర్ రోషన్, డాక్టర్ కాశన్న శంకర్, డాక్టర్ రాజేందర్,రవికుమార్, డాక్టర్ శ్వేత, సృజన తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**బాసర తెలంగాణ సేన ఏప్రిల్ 15 :** నిర్మల్ జిల్లా బాసర మండల శరదానగరకు చెందిన హుజూర్ మొహ్మద్ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పాటిల్ మంగళవారం రోజున బాధిత కుటుంబ సభ్యులకు 60000 వేయులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు. నారాయణ రావు పటేల్ అందజేశారు ఈ సందర్భంగా చెక్కు మంజూరు కోసం సహకారుల అందించిన ముదోలే నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పాటిల్ కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ ఈ సందర్భంగా నారాయణరావు పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మమ్మాయి రమేష్. బాసర మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు జంగం రమేష్. శంకర్ చంద్ర. చంద్రకాంత్ యాదవ్. ముత్యం రెడ్డి. పాన్ షాప్ బాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభ పైన పట్టణ పార్టీ సన్నాహక సమావేశం కలదు



**నర్సంపేట తెలంగాణ సేన :** తేదీ: రేపు (16.04.2025) బుధవారం ఉదయం 9:30 గం:స్థలం: రాయిడి రవీందర్ రెడ్డి గారి ఇంటి వద్ద ఈ నెల 27 న వరంగల్ ఎలుకతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పైన పట్టణ పార్టీ సన్నాహక సమావేశం కలదు కావున పార్టీ శ్రేణులు,క్లస్టర్ బాధ్యులు,పట్టణ కమిటీ బాధ్యులు,వార్డు అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,మహిళా, యూత్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు హాజరు కాగలరు.

## వారం రోజుల్లో గ్రామాల్లో రోడ్ల పనులు ప్రారంభం అవ్వాలి

**తాగునీటి సమస్య ను వెనువెంటనే పరిష్కరించాలి**

**రెవెన్యూ, ఉపాధిహామీ, ఆర్. డబ్ల్యూ. ఎస్. అధికారుల సమక్ష లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**బైంసా: ఏప్రిల్15:తెలంగాణ సేన న్యూస్ :** వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటికి ఇక్కడ ఇబ్బందులు రావద్దని, ఈ విషయంలో అధికారులు సీరియస్ గా దృష్టి సారించి ప్రజలకు నీటిని అందించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం ముధోల్ నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లోకి వెళితే ఎక్కడైనా తాగునీటి సమస్య గురించి ప్రజలు ఎక్కువగా చెబుతున్నారన్నారు. రోజుల తరబడి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వీటివల్ల ప్రజానీకానికి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని లేనిపక్షంలో బోరు బావులు వేసి తాగునీటినిచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటివరకు పలు గ్రామాల్లో ఎంపీ లాండ్స్ నిధులతో బోరు బావులు వేయించడం మోటర్లు ఇవ్వడం జరిగిందన్నారు. సమస్యను పరిష్కరించకపోతే నేరుగా సెక్రటేరియట్ కు ఫోన్ చేస్తానని లేనిపక్షంలో ముఖ్యమంత్రిని కలిసి సమస్యను విన్నవిస్తానన్నారు. గ్రామీణ రోడ్ల పనులు సత్వరమే ప్రారంభించండి గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలకు వెళ్లే రోడ్డు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ పథకం కింద తక్షణమే పానాది రోడ్ల పనులు ప్రారంభించాలన్నారు. కోట్లాది రూపాయల నిధులు ఉపాధి హామీలో వస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పనులు జరగడం లేదన్నారు. అధికారులు సిబ్బంది గ్రామాలకు వెళ్లాలని, రోడ్ల పనులకు ఎవరైనా అడ్డుపడితే తక్షణమే రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి జిల్లా అధికారులతో పాటు, ఆర్ డి ఓ, తహ సిల్దారులు,ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవోలు, టి ఏ లు, ఐకెపి అధికారులు రావడంతో క్యాంపు కార్యాలయం అధికార గణంతో కళ కళ లాడింది. కార్యక్రమంలో ఆర్. డి. ఓ. కోమల్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్, ఇ. ఇ. లు సందీప్, రాఘవేంద్ర రాజు, తదితరులు ఉన్నారు.

## సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి బలం

**ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 15 :** కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులు సోషల్ మీడియా సైనికులే అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు, మంగళవారం నాడు పెద్ద అంబర్ పేటలోని తన క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా సైనికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వారికి దిశా నిర్దేశం చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజాపాలన అందిస్తుందనీ సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువకులకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం ఇలా పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసం పనిచేస్తుందనీ వీటన్నిటి గురించి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు, ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీ నాయకత్వాన్ని బలపరచాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, పనిచేసిన కి ఖచ్చితంగా సరైన సమయంలో సరైన పదవులు, సముచితమైన గౌరవం ఇస్తుందని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల నుండి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటాయి పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొత్తగూడ తెలంగాణ సేన :** పట్టుదలకు ,కార్య దక్షతకు మారుపేరు అంబేద్కర్. అణగారిన వర్గాల దైవం అంబేద్కర్. స్వేచ్ఛ, సమానత్వం కోసం జీవితకాలం పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబాసాహెబ్. బహుముఖ ప్రజ్ఞాశాలి, న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, మానవతావాది మరియు రాజకీయ నాయకుడు, ఆధునిక భారతదేశం రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రాథమిక పాఠశాల ఓటాయిలో జరిగినవి ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులైన మల్లె మల్లెల సాంబయ్య మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనం నుండి అణచివేత, అంటరానితనం, అస్పృశ్యతను ఎదుర్కొని ఏ ఉన్నత, ధనిక వర్గాలు చదవని చదువులు చదివి భారత రాజ్యాంగ రూపశిల్పియై అంటరానితనము నుండి అందనంత ఎత్తుకు ఎదిగిన మహా మేధావి అంబేద్కర్ అన్నారు. సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం,సోదర భావం సాధించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబాసాహెబ్ అన్నారు. కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి, మహిళల హక్కుల ను సాధిం చడంలో అంబేద్కర్ పాత్ర కీలకమన్నారు. కావున అంబేద్కర్ చూపిన మార్గం నేటి సమాజ ఉన్నతికి దిక్సూచి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, నరసింహారావు, నారాయణ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచితాలా? అనుచితాలా?



తనదాకా వస్తేగానీ తత్వం బోధపడదన్నట్టు, చేతులు కాలినంక ఆకులు పట్టుకున్న చందంగా%ఔ% 'లెక్కా పద్దూ చూడకుండా గ్యారెంటీలు ప్రకటించకండ్రా బడుద్దాయిలు' అని తాజాగా మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ నాయకులకు ఉపదేశం చేశారు. ఈ విషయం చూసిన వారెవరికైనా తోటకూర దొంగతనం నాడే మందలించి ఉంటే%ఔ% అన్న సామెత గుర్తుకొస్తుంది. అధికారంలోకి రావడం కోసం కర్ణాటక, తెలంగాణలో ఇష్టారీతిన ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు, ప్రకటించిన పథకాలు అమలు చేయలేక, చేయలేమని ప్రజలకు చెప్పలేక, తలబొప్పి కడుతున్న సందర్భంలో జ్ఞానోదయం అయినట్టు ఉన్నది కాంగ్రెస్ అధినాయకునికి. మహారాష్ట్ర, ఝూర?ండ్ ఎన్నికలకు ముందు ఈ రకమైన హితోపదేశం చూసిన ఎవరికైనా ఒక విషయం అర్థమవుతుంది. ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి ఏదోరకంగా ఆయా రాష్ట్రాల్లో అధికారానికొచ్చినా గ్యారెంటీల అమలులో ఫెయిలైతే 2029లో వచ్చే సాధారణ ఎన్నికల్లో మొదటికే మోసం వస్తుందనే ముందుచూపు ఖర్గే వారి అంతర్మథనానికి కారణమై ఉండవచ్చు. ఇతర రాష్ట్రాల్లో పోటీచేసే పరిస్థితి లేదు కానీ, కాంగ్రెస్ గ్యారెంటీలకు కాస్త అటూ ఇటుగా సూపర్ సిక్స్ పేరుతో 'నీకు 15 వేలు, నీకు 15 వేలు' అని ఊదరగొట్టి వాటితో పాటు చాం తాడంత లిస్టుతో హామీలిచ్చి ఏపీలో అధికారంలోకి వచ్చి హామీలు అమలుచేయలేక చతికిలపడ్డ బాబూ అవకాశమొస్తే అదే ప్రవచించేవారేమో. ఇప్పటికే అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీలు అమలుచేయలేని అసహాయతను ఆయన బయటపెడుతున్నారు కూడా. ఏదేమైనా ముందుచూపో, భయమో పార్టీ తీరు మారుద్దామనుకున్న మల్లికార్జున ఖర్గే సొంత పార్టీ నేతల నుంచే తన వ్యాఖ్యలపై అభ్యంతరాలు రాగానే మాట మార్చి తనను పత్రికలు తప్పుగా కోట్ చేశాయంటున్నారు. తెలంగాణ, కర్ణాటకలలో మాత్రం ఇష్టారీతిన హామీలిచ్చి అధికారాన్ని అనుభవిస్తూ మమ్మల్ని వద్దంటే ఎలా? అని మహారాష్ట్ర, ఝూర?ండ్ కాంగ్రెస్ నాయకులు ఖర్గేపై కారాలు, మిరియాలు నూరుతున్నారట. అయినా కాంగ్రెస్ సంస్కృతి తెలిసీ ఖర్గే తప్పుగా మాట్లాడారని సదరు నాయకులు అభిప్రాయపడ్డారట. 'చెప్పినవన్నీ చేస్తామా ఏం? ఏదోరకంగా కుర్చీ సాధించాలి గానీ, ఇవేం మతిలేని ప్రేలాపనలు. ప్రజలు, ప్రతిపక్షాలు తిట్టడం సాధారణమే. దున్నపోతు మీద వాన పడినట్టు మేం పట్టించుకోనట్టు నటించడమూ మామూలే. ఇంతమాత్రాన గ్యారెంటీలు ఇవ్వకపోతే పదవులెట్లా వస్తాయ'ని వారు తెగ హైరానా పడిపోతున్నారని వినికిడి. హామీ లు అమలుచేసినా ప్రతిపక్షాలు మనం బాగా చేశామంటాయా? వాళ్లు విమర్శించినంత మాత్రాన దంగైపో యి చాప చుట్టేయాలా అని గాభరా పడుతున్నారట. తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారశైలి చూస్తే సాధారణ ప్రజలకు వారి విధానమేం టో అర్థమవుతున్నది. 'తెలంగాణ విషయానికొస్తే హామీల అమలుకు 100 రోజుల సమయమే అడిగా రు కదా. సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే కూడా వచ్చి గ్యారెంటీలిచ్చారు, బాండ్ పేపర్లు రాసిచ్చారు కదా. వాటి సంగతేమిటని బీఆర్ఎస్ ప్రశ్నిస్తే మీరు చెప్పినవన్నీ చేశారా అని దబాయిస్తాం? మరీ గట్టిగా అడిగితే కేసులు పెడతాం. ఇంకా కాదంటే ఏదో ఒక డైవర్షన్ స్కీం పెడతాం. ఏదీ వర్కవుట్ కాకపోతే అంతర్గత సంభాషణలను, పార్టీ వ్యవహారాలను ప్రజల్లో పెట్టి చర్చకు దారితీస్తాం. అదేదీ కుదరకపోతే ప్రతిపక్ష నాయకుల ఇండ్లపై దాడులు చేస్తాం, అవసరమైతే కుటుంబాలను కూడా రోడ్డుకీడుస్తాం. అంతేకానీ మ్యానిఫెస్టోలో గ్యారెంటీలు ఇవ్వకుండా పార్టీ అవకాశాలను దెబ్బతీసుకుంటామా' అని ఆరున్నొక్కరాగం అందుకున్నారట మరికొంత మంది. ఖర్గే యథాలాపంగా మాట్లాడారో లేక సీరియస్‌గానే మాట్లాడారో తెల్వక ఆ రెండు రాష్ట్రాల కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీలు తికమకపడి, అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లోని గ్యారెంటీలకు కొద్దిగా అటూఇటు గా కాపీ కొట్టి ఇక్కడ అధికారాన్ని కొట్టుకొద్దామంటే ఈయనేమిటి గ్యారెంటీలు లేని మాటలు మాట్లాడుతున్నాడని తెగ ఫీలై కొంతమంది బహిరంగంగానే ఖర్గేను సున్నితంగా విమర్శించారు. బీజేపీ పరిస్థితి కూడా కాంగ్రెస్‌కు భిన్నంగా ఏమీ లేదు. ఉచితాల గురించి అభ్యంతరాలు వ్యక్తం చేసే మోదీ బృందం కూడా వాటి బాటే పట్టింది. ప్రతీ మహిళకు రూ.2,100 ఇస్తామని ఝూర?ండ్‌లో చెప్పిన బీజేపీ, నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని చెప్పింది. మహారాష్ట్రలోనూ ఇదే అంశంపై బీజేపీ ఆధారపడ్డట్టు కన్పించింది. ముఖ్యమంత్రి లడ్కీ బచావ్ పేరుతో మహిళలకు ప్రతీ నెల రూ.1500 హామీ ఇచ్చి, ఇప్పటికే పాక్షికంగా అమలుచేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ హామీ మామూలే. మహారాష్ట్రలో షిండే ప్రభుత్వం విద్యుత్తు విషయంలో 100 శాతం, కార్మికుల విషయంలో 86 శాతం, రవాణా విషయంలో 75 శాతం, నీటి విషయంలో 87.5 శాతం ఫెయిలైందనే విషయం పత్రికలు, విమర్శకులు కోడై కూస్తున్నా ప్రజలు పట్టించుకోరని ఉచితాలే గట్టెక్కిస్తాయని బీజేపీ భావనగా కనపడుతున్నది. ఉచితాలు, హామీల విషయంలో ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూటములు కూడా తక్కువేం తినలేదు. ఒకడుగు ముందుకేసి మహారాష్ట్రలో ప్రతి మహిళకు నెలకు రూ.2 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్, కాంగ్రెస్ కూటమి ఝూర?ండ్‌లో మహిళలకు ప్రతీ నెల రూ.2500 భృతి ఇస్తామని హామీ ఇచ్చింది. రూ.6-12 వేల వరకు నిరుద్యోగ భృతి హామీ కూడా ఇచ్చారు. ఇవన్నీ చూస్తే ఖర్గే గాబరా పడ్డా కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీలు అవేమీ పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. తెలంగాణ, కర్ణాటక అనుభవాలతో కాంగ్రెస్ ఏం నేర్చుకున్న ట్టు గోచరిస్తలేదు. గత హామీల అమలుకు దిక్కు లేకున్నా, కొత్త హా మీలు, పథకాలు ప్రకటిస్తే ప్రజలు సమాధాన పడి ఓట్లేస్తారులే అనేది కాంగ్రెస్, బీజేపీల ధీమాగా కనపడుతున్నది. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఏ విషయంలో విభేదాలున్నా ప్రజలకిచ్చే హామీల విషయంలో ఈ రెండు పార్టీల వ్యవహారశైలి దొందూ దొందే అన్నట్టుగా ఉన్నది. ప్రజల నిజమైన అవసరాలపై వాటికి పట్టింపులేదు. ఇచ్చిన హామీలు తప్పనిసరి గా నెరవేర్చాలనే తలంపు లేదు. అధికారమే పరమావధి అన్నట్టుగా ఉన్న వీరి మలినమైన కార్యాచరణను ప్రజలు కచ్చితంగా తిరస్కరిస్తారు.

## నారింజ పండు తొక్కలను పడేయకండి
# వాటితో కలిగే లాభాలు తెలిస్తే విడిచిపెట్టరు



నారింజ పండు తొక్కలను చాలా మంది పడేస్తుంటారు. పండ్లను తిన్న తరువాత తొక్కలను పడేస్తారు. అయితే వాస్తవానికి ఈ తొక్కల్లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ఈ మధ్య కాలంలో చాలా మందికి అవగాహన పెరిగింది. నారింజ పండు తొక్కలను పడేయడం లేదు. వాటిని ఏదో ఒక విధంగా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలోనే నారింజ పండు తొక్కల వల్ల మనకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. నారింజ పండు తొక్కలను మనం తినవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ తొక్కలను తినడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీంతో వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యాధులు రావు.

### జీర్ణవ్యవస్థ పనితీరుకు..

అగ్రికల్చర్ అండ్ ఫుడ్ కెమిస్ట్రీ అనే ఓ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం నారింజ పండు తొక్కలను తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుందని వెల్లడైంది. నారింజ పండు తొక్కల్లో విటమిన్లు అనేకం ఉంటాయి. ఈ తొక్కల్లో పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. నారింజ పండు తొక్కల్లో పెక్టిన్ అనే సమ్మేళనం ఉంటుంది. దీని వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రంగా ఉంటుంది. నారింజ పండు తొక్కలను తినడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర కలిసే వేగాన్ని తగ్గిస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానలో మేలు చేసే విషయం. దీని వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. నారింజ పండు తొక్కలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. రోజూ వ్యాయామం చేస్తూ ఈ తొక్కలను తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల బరువును వేగంగా తగ్గించుకోవచ్చు.

### మొటిమలను తగ్గిస్తాయి..

మొటిమలు, జిడ్డు చర్మం సమస్యలను తగ్గించడంలో నారింజ పండు తొక్కలు ఎంతో మేలు చేస్తాయి. మూసుకుపోయిన చర్మ రంధ్రాలను ఇవి ఓపెన్ చేస్తాయి. దీంతో అధికంగా ఉన్న జిడ్డు పోతుంది. అలాగే చర్మం పగిలిపోకుండా ఉంటుంది. చలికాలంలో ఈ తొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి చర్మాన్ని పగలనీయవు. నారింజ పండు తొక్కల్లో యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి గాయాలు, పుండ్లను త్వరగా మానేలా చేస్తాయి. దీంతోపాటు చర్మంపై ఉండే దురదను, దద్దుర్లను తగ్గిస్తాయి. నారింజ పండ్ల తొక్కను కొందరు ఆస్తమా, బ్రాంకైటిస్, దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించేందుకు ఔషధంగా ఉపయోగిస్తారు. కనుక ఈ తొక్కలను వాడితే శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. నారింజ పండు తొక్కల్లో ఉండే సమ్మేళనాలను ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన కఫాన్ని కరిగిస్తాయి. దీంతో శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. నారింజ పండు తొక్కలను నేరుగా తినలేరు. కనుక వాటిని నీడలో ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని వాడుకోవచ్చు. దాంతో డికాషన్ తయారు చేసి తాగవచ్చు. ఇలా తాగడం వల్ల కూడా పైన చెప్పిన ప్రయోజనాలు కలుగుతాయి.

# కేసీఆర్ ఇన్‌స్పైర్ లీడర్



'కేసీఆర్ ఒక ఎక్స్‌పైరీ మెడిసిన్. కేటీఆర్‌తోనే కేసీఆర్ రాజకీయ భవిష్యత్తు ముగుస్తుంది. కేసీఆర్‌ను మరిపించడానికే ఇప్పుడు కేటీఆర్‌ను ప్రస్తావిస్తున్నాం. ఆ తర్వాత హరీశ్‌రావును వాడుకొని కేటీఆర్‌కు చెక్ పెడతాం. హరీశ్‌రావును ఎలా ట్యాకిల్ చేయాలో మాకు బాగా తెలుసు'%ఔ% ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల పలికిన ప్రగల్భాలు ఇవి. అయితే, రేవంత్‌కు తెలియని విషయం ఏమంటే%ఔ% కేసీఆర్ ఎక్స్‌పైరీ లీడర్ కాదు, ఆయనొక ఇన్‌స్పైర్ లీడర్. కేసీఆర్ ఇన్‌స్పిరేషన్‌తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. పదేండ్లలోనే దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగింది. ఒకప్పుడు ఆదర్శ రాష్ట్రంగా నిలిచిన తెలంగా ణ%ఔ% రేవంత్‌రెడ్డి అనే ఒక అసమర్థ ముఖ్యమంత్రి ఏలుబడిలో ఇప్పుడు వెనుకపడిపోవడం బాధాకరం. కేటీఆర్, హరీశ్‌రావులు కేసీఆర్ నాటిన మొక్కలే. ఆ మొక్కలు ఎప్పుడో ఎదిగి పెద్ద పెద్ద మానులుగా మారాయి. ఆ మానులనే అంగుళం కూడా కదిలించలేని మీరు (రేవంత్ రెడ్డి) కేసీఆర్‌ను కదిలిస్తారా? ఆయన పేరును చెరిపేస్తారా? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు.. ఈ ముగ్గురూ గాలి, నీరు, నిప్పు లాంటివారు. వాళ్లతో పెట్టుకోవడమంటే పంచభూతాలతో తలగోక్కోవడమే. వాళ్లను తక్కువ అంచనా వేస్తే మీ ఉనికికే ప్రమాదం. కేసీఆర్ ఒక రాజకీయ శక్తి. ఆయనది 40 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయా ణం. రాష్ట్ర మంత్రి, కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి లాంటి ఎన్నో పదవులకు ఆయన వన్నె తెచ్చారు. అంతేకాదు, ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నోసార్లు పదవులను గడ్డిపోచలా వదిలేశారు. రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా పార్టీని స్థాపించి, పద్నాలుగేండ్లు పోరాటం చేసిన యోధుడాయన. కరడుగట్టిన సమైక్యవాదులైన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు, కిరణ్ కుమార్‌రెడ్డి లాంటి ఎందరితో కేసీఆర్ తలపడ్డారు. 'తెలంగాణ అచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను సైతం పణంగా పెట్టారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్రం సాకారమైంది. సంక్షేమంలో, అభివృద్ధిలో తెలంగాణను పరుగులు పెట్టించిన కేసీఆర్‌ను రాష్ట్ర ప్రజలు ఇప్పటికీ తలచుకుంటున్నారు. కానీ, పట్టుమని పది నెలలు కూడా తిరక్కుండానే కాంగ్రెస్ సర్కార్‌ను 'మాకొద్దీ ప్రభుత్వం' అని ప్రజలు ఈసడించుకుంటున్నారు. బహిరంగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాయలేని భాషలో తిట్టిపోస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్‌పై రోజురోజుకు ప్రజా వ్యతిరేకత వెల్లువలా పెరుగుతున్నది. ఇవన్నీ తెలిసి కూడా కేసీఆర్ ఎక్స్‌పైరీ మెడిసిన్ అని రేవంత్ అంటుండటం ఆయన అవివేకానికి పరాకాష్ఠ. ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి ఏమిటో తెలుసుకోవాలి. ఆయన ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్ఠానానికి ప్రతినిధి మాత్రమే. రాష్ట్ర కాంగ్రెస్‌పై గాని, ప్రభుత్వంపై గాని రేవంత్‌కు పూర్తి పట్టు లేదు. ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించి ఆయనకు పూర్తి స్వేచ్ఛ లేదు. ప్రతీ పనికి అధిష్ఠానంపై ఆధారపడాల్సిందే. తుమ్మాలన్నా, దగ్గాలన్నా అధిష్ఠానం అనుమతి కావాల్సిందే. ఒక్కమాటలో చెప్పాలంటే అధిష్ఠానం తుమ్మితే ఊడిపోయే పదవి రేవంత్‌ది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి సుమారు ఏడాది కావస్తున్నా పాలనపై రేవంత్‌రెడ్డి పట్టు సాధించలేకపోయారు. అంతెందుకు, రాష్ట్ర మంత్రులే ఆయనకు మద్దతుగా నిలవడం లేదు. ఆయన వెంటే ఉంటూ వారు గోతులు తవ్వుతున్నారు. సొంత పార్టీ నేతల విశ్వాసాన్ని రేవంత్ ఎప్పుడో కోల్పోయారు. రాష్ట్రంలో ఏం జరిగినా రేవంత్ ఉలిక్కి పడుతుండటమే అందుకు నిదర్శనం. ప్రజా సమస్యల పట్ల కాంగ్రెస్ సర్కార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎప్పుడో అటకెక్కాయి. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ పార్టీ నేతలపై ప్రతీకారం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నట్టుగా ఉన్నది. రేవంత్‌రెడ్డి నోటి వెంట కన్‌స్ట్రక్షన్ కన్నా డిస్‌స్ట్రక్షన్ అన్న మాటే ఎక్కువగా వినబడుతున్నది. హైడ్రా, మూసీ ప్రక్షాళన అంటూ కనీస అవగాహన లేకుండా, ఒక పద్ధతి పాటించకుండా పేదల ఇండ్లను కూలగొడుతూ వారిని రోడ్డున పడేస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అందుకే, రాష్ట్రంలో నిత్యం నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌కు ఓటు వేసి తప్పు చేశామని ఇప్పుడు ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా, కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా, ఆయనొక ఎక్స్‌పైరీ మెడిసిన్ అని ప్రగల్భాలు పలుకుతున్న సీఎం రేవంత్‌ను ప్రజలే ఫినిష్ చేసేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు నాలుగో తరం నడుస్తున్నది. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల హయాంలో ఓ వెలుగు వెలిగిన కాం గ్రెస్‌కు ఇప్పుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో చీకటి యుగం నడుస్తున్నది. ఈ చీకటి యుగంలో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారనే విషయాన్ని మర్చిపోవద్దు. 1952-1984 మధ్యకాలంలో దేశంలో కాంగ్రెస్ హవా నడిచింది. అటు కేంద్రంలో, ఇటు మెజారిటీ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయి. 1989 తర్వాత ప్రాంతీయ పార్టీల రాకతో పరిస్థితి తారుమారైంది. రానురాను కాంగ్రెస్ ఇంకా దారుణ స్థితికి చేరుకున్నది. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీయే సొంతంగా ప్రభుత్వాలను ఏర్పాటుచేసేది. ఆ తర్వాత మిత్రపక్షాల సహకారంతో అధికారం చేపట్టేది. కానీ, ఇప్పుడు అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ ఉనికి కోల్పోయింది. రేవంత్ పాలన పర్యవసానంగా త్వరలో తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు అదే గతి పడుతుంది. తాను ఫినిష్ అవ్వడమే కాదు, కాంగ్రెస్‌ను కూడా రేవంత్ ఫినిష్ చేస్తారనే విషయం ముమ్మాటికీ నిజం.

# మాజీ సర్పంచ్‌లపై కాంగ్రెస్ కాఠిన్యం



వారిప్పుడు గ్రామ సర్పంచ్‌లు కారు. 2024, జనవరి 31తో వారి పదవీకాలం ముగిసి మాజీలైపోయారు. తమ హయాంలో గ్రామాభివృద్ధి కోసం వారు ఎన్నో పనులు చేశారు. గ్రామ పంచాయతీల్లో రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. చెత్త రవాణాకు ట్రాక్టర్లు కొన్నారు. అన్నీ కూడా పంచాయతీ సమావేశాల్లో తీర్మానాలకు అనుగుణంగానే జరిగాయి. ముందో, వెనకో ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని భరోసాతో దొరికిన కాడ అప్పులు తెచ్చి మరీ గ్రామాలకు సౌకర్యాలు కల్పించారు. అంతవరకు బాగానే ఉంది. కానీ, రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వారు ఊపిరాడని ఆర్థిక చిక్కుల్లో ఇరుక్కున్నారు. ఇప్పటికీ వారు చేసిన పనుల బిల్లుల చెల్లింపు ఆగిపోవడమే అందుకు కారణం. నెలనెలా వడ్డీ భారం పెరిగి, తెచ్చిన అప్పు వచ్చే బిల్లును దాటిపోతున్నది. దీంతో అప్పు ఇచ్చిన వారి ఒత్తిళ్లకు తట్టుకోలేక కొందరు ఆత్మహత్య కూడా చేసుకున్నారు. బిల్లుల మంజూరు కోసం మాజీ సర్పంచ్ లు చేయని ప్రయత్నం లేదు. చివరికి విసిగివేసారి నవంబర్ 4న తమ జేఏసీ నాయకత్వంలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టారు. న్యాయంగా వారికి రావలసిన సొమ్ము చెల్లించకపోగా, వారికి నిరసనలు తెలిపే అవకాశం కూడా రేవంత్ సర్కారు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులు, గృహ నిర్బంధాల ద్వారా మాజీ సర్పంచ్‌ల కాలు కదలనీయలేదు. హైదరాబాద్ చేరుకున్నవారిని, సంఘ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని ఇస్తామన్నా పోలీసులు ఒప్పుకోలేదు. ఇది రాష్ట్రంలో ఉన్న మాజీ సర్పంచ్‌ల బిల్లుల బకాయిల దుస్థితి. మాజీ సర్పంచ్‌ల ఆందోళన, అరెస్టుల విష యం వార్తల్లో హల్‌చల్ చేయడం, బీఆర్ఎస్ నేత లు వారికి మద్దతుగా నిలవడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ నోరు విప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేని విషయం అర్థం చేసుకోవాలని, వచ్చే మార్చి 31 దాకా మాజీ సర్పంచులు ఓపిక పట్టాలని కోరారు. రూ.1,500 కోట్ల బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవలసిన ప్రభుత్వం మరో 5 నెలలు ఆగమనడం దారుణం. వారి రుణ భారాన్ని తగ్గించే బాధ్యత తమదేనని ప్రభుత్వం మరిచిపోవడం విడ్డూరం. పేద సర్పంచ్‌ల పక్షాన నిలబడి వారి కష్టాలను తీర్చాల్సిన మంత్రి సీతక్క అందుకు విరుద్ధంగా, అప్పటి పనులపై విచారణ చేసి బిల్లులు చెల్లిస్తామనడం అత్యంత ఖండనీయం. పైగా ఇప్పుడు అధికారంలో లేని కేసీఆర్, హరీశ్‌రావుల ఇండ్ల ముందు ధర్నా చేయాలని ఆమె చెప్పడం హాస్యాస్పదం. సర్పంచ్‌గా కొనసాగితేనే అప్పులిచ్చిన వాళ్లు ఓపిక పడతారు. పదవిలోంచి దిగిపోతే అప్పులవాళ్లు ఇంటి మీదకు రావడం ఖాయం. ఇలాంటి దుస్థితి వస్తుందని ముందే గ్రహించిన మాజీ సర్పంచ్‌లు ఫిబ్రవరి మొదట్లోనే ముఖ్యమంత్రిని కలిసి%ఔ% స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దాకా తమనే పదవుల్లో కొనసాగించాలని వేడుకున్నారు. అయితే, వారి అభ్యర్థనను పక్కనపెట్టిన సీఎం సర్పంచ్‌ల అధికారాలను ప్రత్యేక అధికారులకు అప్పగించారు. ఇదిలా ఉంటే బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు తేలేదాకా ఎన్నికలు జరగవు. కొత్త సర్పంచ్‌లు వచ్చేదాకా గ్రామాల్లో పనులు సాగవు. పాత బిల్లుల ప్రస్తావన ఇంకెక్కడొస్తుంది? ఇంత క్లిష్ట సమస్య ల్లో చిక్కుకున్న మాజీ సర్పంచ్‌ల బాధను ప్రభు త్వం అర్థం చేసుకోకుండా వారిని మరింత మానసిక ఒత్తిడికి గురిచేయడం బాధాకరం. మాజీ సర్పంచ్‌లు కోరినట్లు పదవీకాలాన్ని ఆరు నెలలు లేదా ఏడాదికాలం పొడిగించి ఉంటే వారిపై అప్పుల ఒత్తిడి ఉండేది కాదు. అధికారం పోయాక ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఇప్పుడు అవి సొంత అప్పులుగా మిగిలిపోయాయి. అప్పు ఇచ్చిన వారి ఒత్తిళ్లు భరించలేక ఒక సర్పంచ్ తన పదవీకాలాన్ని ఎలక్షన్లు ప్రకటించేదాకా పొడిగించాలని కోర్టులో పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆయన అభ్యర్థనను కొట్టివేసింది. వెంటనే ఎన్నికలు జరిగేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని ఇద్ద రు సర్పంచ్‌లు కోర్టుకెళ్లారు. ఎన్నికల పట్ల ప్రభు త్వ నిర్లక్ష్యాన్ని వారు పిటిషన్లలో పేర్కొన్నారు. సుదీర్ఘకాలం స్పెషల్ ఆఫీసర్లను కొనసాగించడం చట్టాన్ని అతిక్రమించడమేనని వారు ఆ పిటిషన్‌లో తెలిపారు. బిల్లుల మంజూరు కోసం ఇప్పటికే మాజీ సర్పంచ్‌లు రెండుసార్లు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టిని ఐదు సార్లు కలిశారు. ఇలా ఎమ్మెల్యేలను, పంచాయతీరాజ్ కమిషనర్‌ను, ప్రిన్సిపల్ సెక్రెటరీని పలుమార్లు కలిసినా ఫలితం శూన్యం. జూలైలో గవర్నర్‌ను కలిసి తమ బాధలు చెప్పుకోగా త్వరలో చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆ హామీ ఇంకా నెరవేరకపోవడం శోచనీయం. ఇక లాభం లేదనుకొని వారు ఆందోళన బాట పట్టారు. సెప్టెంబర్ 23 నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శాంతియుత ధర్నా చేశారు. సెప్టెంబర్ 30లోగా తమ బిల్లు చెల్లించకపోతే ఆందోళనను నిరవధికంగా కొనసాగిస్తామని, మహాత్మా జ్యోతిబా పూలే భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించా రు. బిల్లులు చెల్లించని పక్షంలో అధికారులను సైతం ఊర్లలో అడుగు పెట్టనీయమన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేస్తామని చెప్పారు. అయినా ప్రభుత్వం స్పం దించలేదు. ఎన్నికల్లో గెలవగానే నిధులు మం జూరు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాట తప్పింది. న్యాయంగా డిమాండ్ చేస్తున్న వారిని అరెస్టు చేస్తున్నది. ఈ నేపథ్యంలో పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదు.

# జీవిద్దాం.. ఇష్టంగా

బోరింగ్ లైఫ్.. సాదాసీదాగా గడిచిపోతున్నదని చింతిస్తున్నారా! ఇల్లు.. పిల్లలు.. ట్రాఫిక్‌లో హారన్లు, ఆఫీస్ పంచింగ్‌లు.. జీవితం ఇలా రొడ్డకొట్టుడు వ్యవహారంలా మారిపోయిందని ఫీలవుతున్నారా! మీరు ఇలా భావిస్తున్నారూ అంటే.. జీవించడం లేదు, ఏదో బతికేస్తున్నారన్న మాట. కేవలం జీతం కోసం ఉద్యోగం చేస్తే.. కొలువు ఎంత కఠినంగా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. అలాగే లైఫ్ కూడా! నిస్సారంగా రోజులు గడిపేస్తే మజా ఉండదు సరికదా జీవితం భారంగా మారిపోతుంది. అతివ అయినంత మాత్రాన రొటీన్ లైఫ్ మాత్రమే గడపాలన్న రూల్ ఎక్కడుంది? వాళ్లకూ ఇష్టంగా జీవించే హక్కు ఉంది కదా! మీ లైఫ్ నిస్తేజంగా మారొద్దంటే%ఔ% జీవితానికి కొత్త కిక్ ఇవ్వాలి. అదెలాగంటారా? ఇదిగో ఇలా ప్రయత్నించండి.. ఇష్టంగా జీవించండి! ఎందుకంటే జిందగీ న మిలేగా దుబారా..!! చదువో.. ఉద్యోగమో.. ఏం చేసినా.. మీ ఇష్టాలను, అభిరుచులను వదిలిపెట్టాలని లేదు. చాలామంది ఆఫీసు, ఇల్లు ఈ రెండిటి గురించి మాత్రమే ఆలోచిస్తుంటారు. ఒక లైన్ గీసుకుంటారు. వేరే ఆలోచనలేం చేయకుండా యాంత్రిక జీవితానికి అలవాటు పడిపోతారు. ఇది ఎంత మాత్రం సరికాదు. ఏ కాస్త సమయం చిక్కినా మీకిష్టమైన వ్యాపకాలను ఎంచుకోవాలి. ఉదాహరణకు నచ్చిన పుస్తకాలు చదవండి. వాటిలో స్ఫూర్తినిచ్చే వాక్యాలను ఒకచోట రాసుకోండి. సమయం దొరికినప్పుడు వాటిని మళ్లీ మళ్లీ చదువుకోవచ్చు. నచ్చిన పాటలను వినండి. ఓ మంచి రీల్ చేయండి! మీకు కవితలు, కథలు రాయాలనే కోరిక ఉంటే ప్రయత్నించండి. వాటిని మీ స్నేహితులకు, కుటుంబసభ్యులకు చూపించండి. చదివినవాళ్లు 'బాగాలేదు' అన్నంత మాత్రాన చిన్నబుచ్చుకోకండి, మీ ప్రయత్నం ఆపకండి. సినిమాలు చూడటం ఇష్టమైతే%ఔ% చూసి ఆనందించండి. ఆ చిత్రం గురించి మిత్రులతో చర్చించండి. చిన్ననాటి స్నేహితులతో కలిసి అప్పడప్పుడూ విహారయాత్రలకు వెళ్లండి. ఇలా మీ సంతోషాన్ని రెట్టింపు చేసే ఏ ప్రయత్నాన్నీ వదిలిపెట్టకండి. ఫైనల్‌గా.. మన చుట్టూ గీత గీసుకుంటే ముందు కంఫర్ట్‌గానే ఉంటుంది. కానీ, కొంత కాలానికి అదే అన్‌కంఫర్ట్ జోన్‌గా మారిపోతుంది. కిక్ ఉండదు. అంతా కామన్‌గా అనిపిస్తుంది. గీతను చెరిపేస్తే చాలు.. ఫ్రెష్ లైఫ్ లోపలికి వస్తుంది.

**లవ్ యువర్‌సెల్ఫ్**

ఏకాంతంగా మీతో మీరు కాసేపు గడపండి. మిమ్మల్ని మీరు ప్రేమించండి. ఇతరులను ప్రేమించడం, వాళ్లు కాదంటే విచారంలో మునిగిపోవడం నాన్నల జమానా సంగతి. మిమ్మల్ని మీరు ప్రేమించుకొని చూడండి. మీతో మీరు ఎంత సంతోషంగా ఉండగలరో గమనించండి. మీకంటూ కొంత సమయాన్ని వెచ్చించండి. ఆ టైమ్‌లో మీ మనసు, ఆలోచనల నిండా మీరు మాత్రమే ఉండాలి. కుటుంబం, ఆఫీసు, స్నేహితులు, బంధువులు%ఔ% ఎవరినీ ఆ ఆలోచనల్లోకి రానీయకండి. మీ ఆరోగ్యం, అభిరుచులు, ఆనందం కోసం ఇంకా ఏమేం చేయచ్చో ఆలోచించండి. ఏకాంతంగా కాసేపు గడిపితే మీ గురించి మీరు మరింత శ్రద్ధ తీసుకోగలుగుతారు. మీలో ఆత్మవిశ్వాసం పెరిగితే.. అందరితోనూ త్వరగా కలిసిపోగలుగుతారు. చెప్పొచ్చేదేంటంటే.. ఎవరో మిమ్మల్ని ఇష్టపడటం ఏంటి? బ్రేక్ ఇట్! మిమ్మల్ని మీరే ప్రేమించండి. ఒక్కరే ఓ రైడ్‌కి వెళ్లండి. ఏ నది ఒడ్డునో%ఔ% సెలయేటి చెంతనో కాలం గడపండి. అందిపుచ్చుకున్న స్వేచ్ఛ.. స్వచ్ఛమైన చిరునవ్వును మీకు కానుకగా అందిస్తుంది.

**టైమ్ పాస్ చేసేద్దాం..**

ఏ కాస్త సమయం దొరికినా దాన్ని వృథా పోనీయకుండా ఒడిసిపట్టండి. మీ ఇంటికి ఆఫీసుకు మధ్య ఎక్కువ దూరం ఉంటే ఆ డ్రైవ్‌కి ఓ పోడ్‌కాస్ట్‌ని పెట్టేయండి. లేదంటే.. కడుపుబ్బా నవ్వించే కామెడీ సీన్లు చూస్తూ ఒత్తిడిని చిత్తు చేయండి. మీకిష్టమైన పాత సినిమాలను యూట్యూబ్లో చూస్తూ ఆనందించండి. సంతోషాన్ని వెతుక్కునే ఓపిక ఉండాలికానీ దానికి ఎన్నో మార్గాలు ఉంటాయి. సో.. ప్రయాణంలోనూ ఇంటి పనులు, ఆఫీస్ టెన్షన్ల గురించి కాకుండా.. ఆ సమయాన్ని వినోదాత్మకంగా, విజ్ఞానాత్మకంగా మలుచుకునే ప్రయత్నం చేయండి. విషయమేంటంటే.. కాలం చాలా విలువైందని పొదుపు చేయొద్దు, ఫుల్‌గా వాడేయాలి. ప్రతి నిమిషాన్ని ఆస్వాదించాలి. డబ్బును పొదుపు చేస్తే లాభం కానీ, కాలాన్ని మాత్రం తనివితీరా అనుభవించాల్సిందే!

**ప్రకృతికి ప్రేమతో..**

ఓటీటీ ప్లాట్‌ఫామ్స్.. వెబ్‌సిరీస్‌లు ఓకే%ఔ% అప్పుడప్పుడు కిటికీలోంచి బయటికి చూడండి. ఓ విశాలమైన విశ్వం ఉంది. వస్తువులు, మనుషులనే కాదు ప్రకృతినీ ప్రేమించే మనసు మనకు ఉండాలి. ఉదయించే సూర్యుణ్ని చూసి మైమరిచిపోవాలి. కురిసే వానలో మనసునూ తడవనివ్వాలి. ఎదిగే మొక్కను, విచ్చుకునే మొగ్గను అపురూపంగా చూడాలి. జంతువులు, పక్షులను నిశితంగా పరిశీలించాలి. మాటలకు అందని వాటి ప్రేమతో మీ మనసు ఆనందంతో పులకిస్తుంది. ఎప్పుడూ సంతోషంగా ఉండాలనుకునే వాళ్లకు ప్రకృతిని మించిన ఖజానా ఎక్కడా ఉండదు. అది మీకు అంతులేని ఆనందాన్ని పంచుతుంది, పెంచుతుంది కూడా.



# హస్తం-బీజేపీ.. పటేల్ పంచాయితీ



స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను సొంతం చేసుకోవడానికి బీజేపీ ఆరాటపడుతున్నది. ఆ దేశభక్తునికి మతం మకిలి అంటించే ప్రయత్నం చేస్తున్నది. ఇంతకాలం తనకేమీ పట్టనట్టు వ్యవహరించిన కాంగ్రెస్.. పటేల్ తమవాడేనని కొత్త రాగం ఎత్తుకుంది. పటేల్ స్ఫూర్తితో మతతత్వంపై పోరాటం చేస్తామని ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన పార్టీ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ ప్రకటించింది. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసి పోరాడిన వీరులను, వారి విజయాలను స్ఫూర్తిదాయక చరిత్ర నుంచి అపహరించి తమ ఖాతాల్లో వేసుకోవడానికి పథకం ప్రకారం ఈ రెండు ప్రధాన జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. అందరివాడైన గాంధీజీని తమవాడేనని చెప్పుకొంటూ చెలామణి అవుతున్న కాంగ్రెస్ దారిలో స్వాతంత్ర్య ఉద్యమంలో ఏ పాత్రలేని బీజేపీ అమరులైన స్వాతంత్ర్య ఉద్యమకారులను ఒక్కొక్కరిని తన వైపు లాక్కుంటున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు పోరాడిన వీరులంతా ఈనాటి కాంగ్రెస్, బీజేపీలకు ఏ మాత్రం సంబంధం లేని వాళ్లు. ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ యథాతథంగా లేదు. ఎన్ని ముక్కలైందో ఆ పార్టీ వారికే తెలియదు. ఇవాళ కనిపిస్తున్న కాంగ్రెస్ అందులో ఓ ముక్క. ఇక బీజేపీ 1951లో భారతీయ జన్ సంఘ్ (దీపం గుర్తు)గా ప్రారంభమై, 1977లో జనతా పార్టీలో విలీనమై, తిరిగి 1980లో భారతీయ జనతా పార్టీగా అవతరించింది. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి, పటేల్ గతించిన 1950 నాటికి ఆ పార్టీ పుట్టనే లేదు. స్వాతంత్ర్యానికి ముందు కాంగ్రెస్ ఒక పార్టీ కాదు. ఒక విశాల ఐక్య వేదిక. కాంగ్రెస్ అంటేనే సభ లేదా సమావేశమని అర్థం. అందులో అందరూ ఉన్నారు. అందుకే స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్‌ను రద్దు చేయమని గాంధీజీ అన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రావడంతోనే కాంగ్రెస్ చిరస్మరణీయ పాత్ర ముగిసింది. 1952 తొలి లోక్‌సభ సాధారణ ఎన్నికల నాటికి కాంగ్రెస్ అధికారం కోసం రంగంలోకి దిగిన ఫక్తు రాజకీయ పార్టీగా అవతరించింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ తమ పూర్వీకులను మరచిపోయి చాలా కాలమైంది. మాజీ ప్రధాని వాజపేయి, ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకున్న లాల్ కృష్ణ అద్వానీ అతిరథ మహారథులే అయినా, బీజేపీని తొలిసారిగా కేంద్రంలో అధికారంలోకి తెచ్చినవారే అయినా ప్రస్తుత కమలం నేతలు వారిని పట్టించుకోవడం మానేశారు. మోదీ-షా పూజల్లో పునీతులు అవుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన స్వాతంత్ర్యోద్యమ నేతలు, త్యాగధనులు ప్రజా నాయకులు ఎందరో ఉన్నా కేవలం ఇందిరమ్మ, రాజీవ్ నామస్మరణలోనే ఆ పార్టీకి చెందిన నేటి నేతలు తరిస్తున్నారు. చివరికి నెహ్రూను కూడా మర్చిపోయారు. బీజేపీ అంటే మోదీ- షా, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ, రాజీవ్.. ఇదీ నేటి జాతీయ రాజకీయ ముఖచిత్రం. ఈ రెండు పార్టీలకు పటేల్ ఉన్నట్టుండి ఆరాధ్యుడు అయిపోయారు. హిందూత్వ లౌకిక రాజకీయాలతో దేశం సైద్ధాంతికంగా నిలువునా చీలిపోతున్న ఈ సందర్భంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పటేల్ భుజంపై తుపాకీ పెట్టి కాల్చాలని చూస్తున్నాయి. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 559 సంస్థానాలు నయానో, భయానో దేశంలో విలీనమయ్యాయి. కశ్మీర్ సమస్య జటిలం కాగా జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాలు విలీనం కాకుండా మొరాయించాయి. అప్పుడు ఉప ప్రధానిగా, హోం మంత్రిగా ఉన్న పటేల్ వరుసగా ఒక్కొక్క సంస్థానాన్ని దండోపాయంతో దారికి తెచ్చుకుని 1948 నాటికి దేశంలో విలీనం చేశారు. మరీ కొరకరాని కొయ్యగా మారిన నిజాంను లొంగదీసుకోవడానికి హైదరాబాద్ నాలుగు వైపుల నుంచి భారత సైన్యాలు దాడి చేశాయి. అది సైనిక చర్య. కానీ, పోలీస్ చర్యగా పేరు పడింది. నాటి ప్రధాని నెహ్రూకు గాని, రక్షణ మంత్రి బల్దేవ్‌సింగ్‌కు గాని ఈ విజయంలో వాటా దక్కలేదు. ప్రధాని అధ్యక్షతన క్యాబినెట్ ఆమోదం, సైన్యాలకు రక్షణ మంత్రి ఆదేశం లేకుండా సైనికచర్య సాధ్యమయ్యేదేనా? జునాగఢ్ (గుజరాత్), హైదరాబాద్ సంస్థానాల్లో పాలకులు ముస్లింలు. మెజార్టీ ప్రజలు హిందువులు. ప్రజామోదం లేని నిరంకుశ రాజ్యాధికారాలను కూలదోసిన వీరునిగా కంటే ముస్లిం పాలనను అంతమొందించిన హిందూ త్వ నాయకునిగా పటేల్‌ను స్థిరపరచడంలో గుజరాత్‌లో బీజేపీ విజయం సాధించింది. గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ వద్ద ఏకంగా 182 మీటర్ల ఎత్తైన పటేల్ మహా విగ్రహాన్ని ప్రతిష్ఠించింది.ఇంతకాలం పటేల్‌ను పట్టించుకోని కాంగ్రెస్ ఇప్పుడు కండ్లు తెరిచింది. మొన్నటి అహ్మదాబాద్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ పటేల్ తమవాడని చెప్పి, ఒప్పించడానికి చాలా కష్టపడ్డారు. నెహ్రూ-పటేల్ మధ్య బీజేపీ ప్రచారం చేస్తున్నట్టుగా విభేదాలు లేవని అన్యోన్యంగా ఉండేవారని చెప్పుకొచ్చారు. పటేల్‌కు తామే వారసులమని బీజేపీ చెప్పుకోవడాన్ని ఖండించారు. వాస్తవానికి పటేల్ 1947-50 మధ్యకాలంలో నెహ్రూ మంత్రివర్గంలో ఉప ప్రధాని, హోం మంత్రి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు. కనుక ఆయన్ను కాంగ్రెస్ ఎప్పుడో సొంతం చేసుకోవాల్సింది. కానీ, మర్చిపోయారు. విశేషమేమిటంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ ప్రధానులుగా ఏలిన కాలంలో భారతరత్న పురస్కారానికి పటేల్ నోచుకోలేదు. 1975 ఆయన శత జయంతి సంవత్సరం. అప్పటి ప్రధాని ఇందిరమ్మ ఆ సందర్భంలోనైనా ప్రకటించి ఉంటే బాగుండేది. పటేల్ గతించిన నాలుగు దశాబ్దాల తర్వాత 1991లో పటేల్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించి నాటి ప్రధాని పీవీ పుణ్యం కట్టుకున్నారు. 1975-77 ఎమర్జెన్సీ కాలంలో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న దేవకాంత బారువ 'ఇండియా ఈజ్ ఇందిర, ఇందిర ఈజ్ ఇండియా' అని ఏ ముహూర్తంలో అన్నారో కానీ, తదాదిగా ఇందిరమ్మ, రాజీవ్.. నేడు సోనియమ్మ, రాహుల్. కాంగ్రెస్ అంటే ఇంతే. ఇదే అదనుగా బీజేపీ చాణక్యం ప్రదర్శించి పటేల్‌ను తన వైపు లాగేసుకుంది. కాంగ్రెస్ నేతలకు పటేల్ అవసరం చేతులు కాలాక తెలియవచ్చింది. తమపై బీజేపీ చల్లుతున్న బురద నుంచి తప్పించుకోవడానికి పటేల్ వెనుక దాక్కోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. అహ్మదాబాద్ ప్రకటన అంతరార్థం అదే. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు. అదే నిజాంను గవర్నర్ స్థాయిలో హైదరాబాద్ రాష్ట్రానికి రాజ్ ప్రముఖ్‌గా నియమించారు. వివిధ సందర్భాలలో అప్పటి ప్రధాని నెహ్రూతో పటేల్ విభేదించారు. చరిత్రను సరిగా అర్థం చేసుకోలేని రాజకీయ నాయకులు వికృత వ్యాఖ్యానాలు, విపరీత భాష్యాలు చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ సందర్భంలో ప్రసంగిస్తూ చిత్రంగా కాంగ్రెస్ పూర్వీకుల జాబితాలో భగత్ సింగ్‌ను కూడా చేర్చారు. ఇలా సమర వీరులకు, అమరవీరులకు, దేశభక్తులకు పార్టీలు, మతాలు, కులాల రంగులు పూసుకుంటూపోతుంటే భవిష్యత్తు తరాలకు ఎవరూ స్వచ్ఛంగా, సత్యంగా మిగలరేమో?

## రోజూ కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? ఆశ్చర్యపోతారు..!



కొబ్బరినూనెను చాలా మంది జుట్టు సంరక్షణ కోసం ఉపయోగిస్తుంటారు. కొబ్బరినూనె శిరోజాలకు ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరినూనెను రాయడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. శిరోజాలు సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటాయి. చుండ్రు తగ్గుతుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం నుంచి బయట పడవచ్చు. శిరోజాలకు చక్కని పోషణ లభించి ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. అయితే వాస్తవానికి కొబ్బరినూనె మనకు కేవలం శిరోజాల సంరక్షణకే కాదు, పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలకు కూడా పనిచేస్తుంది. కొన్ని ప్రాంతాల వాసులు కొబ్బరినూనెను సేవిస్తుంటారు. కొబ్బరినూనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

**అన్ని రకాల చర్మ సమస్యలకు..**

బాగా పండిన కొబ్బరి నుంచి నూనెను తీస్తారు. కొబ్బరికాయలు వాస్తవంగా చెప్పాలంటే పండ్ల జాతికి చెందుతాయి. కొబ్బరి నూనె చర్మాన్ని సహజసిద్ధంగా తేమగా మారుస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేర్చుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన కొబ్బరినూనెలో పోషకాలు అధికంగా ఉంటాయి. రిఫైన్ చేయబడిన కొబ్బరినూనెను ఉపయోగించకూడదు. కొబ్బరినూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఈ నూనెలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. కొబ్బరినూనె యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల కొబ్బరినూనెను వాడితే అన్ని రకాల చర్మ సమస్యలు తగ్గుతాయి.

**పోషకాలు అధికం..**


శిరోజాల సంరక్షణకు కొబ్బరినూనె ఎంతో ఉపయోగపడుతుంది. కొబ్బరినూనెను వాడితే జుట్టుకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు. దంతాలు, చిగుళ్ల సంరక్షణకు కూడా కొబ్బరినూనె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ (11 గ్రాములు) కొబ్బరినూనె ద్వారా సుమారుగా 99 క్యాలరీల శక్తి లభిస్తుంది. 11 గ్రాములు కొవ్వు, 9.5 గ్రాముల శాచురేటెడ్ కొవ్వులు, 0.7 గ్రాముల మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, 0.2 గ్రాముల పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలకు కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది.

# మీడియా ముసుగులో కుట్రలు



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకోవడంలో పలు రాజకీయ పార్టీల కుట్రలకు, కుతంత్రాలకు ఏ మాత్రం తీసిపోకుండా తన వంతు పాత్ర పోషించింది ఓ వర్గం మీడియా. తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూపించడం మొదలుకొని ఉద్యమాన్ని తప్పుబట్టే ప్రశ్నలు రాసిచ్చి అడిగించడం దాకా అన్ని ప్రయత్నాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ప్రతి పోరాటాన్నీ పత్రికల్లో, చానళ్లలో కనిపించకుండా అణచిపెట్టిన సందర్భాలకు లెక్కే లేదు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ అస్తిత్వాన్ని , ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటి చెప్పేలా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పటిష్ఠ చర్యల వల్ల ఈ మీడియా సంస్థలు వెనక్కి తగ్గక తప్పలేదు. అయినప్పటికీ దాదాపు దశాబ్ద కాలం పాటు ఈ తెలంగాణ ద్రోహులంతా నివురుగప్పిన నిప్పులాగానే ఉన్నారు. ఇప్పుడు అధికార మార్పిడి జరిగిన మొదటి రోజు నుంచీ ఇన్నేండ్లు దాచుకున్న అక్కసునంతా వెళ్లగక్కుతున్నారు. 'ఇసుంట రమ్మం టే ఇల్లంతా నాదే' అంటున్నారు. పూటకో కొత్త కుట్రతో తెలంగాణను దోచుకొని ఆగం చేయడమే తక్షణ కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అడవి, వన్యప్రాణి పరిరక్షణ నుంచి కేవలం రాజకీయ సమస్యగా మార్చే కుట్ర ఇప్పుడు జరుగుతున్నది. రేవంత్ సర్కార్ బుల్డోజర్లతో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల అటవీ భూమిని నామరూపాల్లేకుండా చేసే ప్రయత్నం మొదలుపెట్టిన దగ్గరి నుంచి తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసిన, పనిచేస్తున్న మీడియా సంస్థల ద్వారా ఈ కుట్రలు మరింత ఊపందుకున్నాయి. సాక్షాత్తు సుప్రీంకోర్టు 'కంచ గచ్చిబౌలి ఫారెస్ట్' అని ప్రస్తావించినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటిలాగే అబద్ధాల ప్రచార అస్త్రాన్ని సంధిస్తూ వస్తున్నది. ఏప్రిల్ 16న కేసు విచారణ జరగనున్న నేపథ్యంలో కంచ గచ్చిబౌలిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నివేదిక ఇవ్వడానికి కేంద్ర సాధికార కమిటీ హైదరాబాద్‌కు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడు పార్టీలు కమిటీకి చుక్కలు చూపించాయని ఓ చానల్‌లో 'బర్నింగ్ టాపిక్' అనే ప్రోగ్రామ్‌లో కథనాలు ప్రదర్శించారు. ఇది ముమ్మాటికీ రాజకీయ అంశంగా ముద్ర వేసే కుట్రే. ఇందులో భాగంగానే ఒకవైపు పార్టీల వాదనలు అని చెప్తూనే, కాంగ్రెస్ మీద ఆరోపణలతో పాటు ఇందులోకి బీజేపీని లాగేసింది బీఆర్ఎస్ అనే తన ఉద్దేశాన్ని ఆపాదించే ప్రయత్నం చేసింది ఆ చానల్. దేశమంతటికీ, జాతీయ మీడియాకు ఇది పర్యావరణ కోణంలో కనిపించగా.. తెలంగాణలో చాలా మీడియా సంస్థలకు ఇది రాజకీయ కోణంగా మాత్రమే ఎందుకు కనిపిస్తుందనేది అసలు ప్రశ్న. ఒకవైపు కంచ గచ్చిబౌలి భూములు ముమ్మాటికీ వర్సిటీకి చెందినవేనని సాధికార కమిటీ ఎదుట బీఆర్ఎస్ గట్టిగా వాదించిందని అంటూనే, మరోవైపు ఈ వ్యవహారంలో బీజేపీ మధ్యేమార్గంగా వర్సిటీ వైపు ఉందని ఎల్లో మీడియా చెప్పింది. భూములు యూనివర్సిటీకి చెందినవేననే మాటకు.. వర్సిటీ వైపు ఉండటానికి వ్యత్యాసం ఏంటో వాళ్లకే తెలియాలి. యూనివర్సిటీ వైపు బీజేపీ ఉండటమనేది మధ్యేమార్గం ఎలా అవుతుందో రాసిన వాళ్లకే తెలియాలి. బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడేది కానీ ఇక్కడ విచిత్రంగా కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ మీదే బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. దీని వెనక ఉన్న ఉద్దేశాన్ని కవర్ చేయడానికి సదరు చానల్ గట్టిగానే ప్రయత్నించింది. రూ.10 వేల కోట్ల కుంభకోణం ఆరోపణలు కాంగ్రెస్‌తో పాటు తన మీదికి వచ్చేదాకా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో బీజేపీ అంటీముట్టనట్టుగానే ఉందని ఇదే ప్రోగ్రామ్‌లో ఒక వ్యాఖ్య చేయడం కొసమెరుపు. మీడియా కథనాల్లో విశ్వసనీయతపై కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదైనా కీలక సంఘటన జరిగినప్పుడు సంబంధిత డేటాను, డాక్యుమెంట్లతో సహా సంపాదించి వార్తలు ప్రసారం చేసే ఆ చానల్‌కు కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి డేటా, డాక్యుమెంట్లు కనిపించలేదా? లేక ఈ అంశాన్ని రాజకీయ అంశంగా మార్చడానికి వాస్తవాలు దాచిపెట్టారా? అనేది తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ అనుకూల చానళ్ల విషయంలో ఈ సందేహానికి తావు లేదు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వ అజెండా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అజెండానే వాటి కార్యాచరణ కాబట్టి. బుల్డోజర్లతో చెట్లన్నీ నేలమట్టం చేయడం వల్ల ఆవాసాలు కోల్పోయి కుక్కల దాడుల్లో జింకలు ప్రాణాలు కోల్పోతుంటే.. దాన్ని కప్పిపుచ్చడానికి ఎండాకాలం నీళ్ల కోసం బయటికొచ్చి చనిపోతున్నాయని, హెచ్‌సీయూలో ఇదంతా సహజమని ఎల్లో మీడియా అబద్ధపు కథనాలు వండివారుస్తున్నది. బీకాన్ సంస్థతో టీజీఐఐసీ ఒప్పందం చేసుకునే నాటికి ఆ భూములు నిషిద్ధ జాబితాలోనే ఉన్నాయి. యాజమాన్య హక్కులు లేకుండానే టీజీఐఐసీ ఈ భూములను ఎట్లా కుదువపెట్టి రూ.10 వేల కోట్ల లోన్ తీసుకుందని, భూముల విలువను ఎకరం రూ.100 కోట్ల నుంచి రూ.75 కోట్లకు తగ్గించి, భారీ ఆర్థిక కుంభకోణం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధారాలతో సహా బయటపెట్టారు. అయితే కంచ అంటే గ్రేజింగ్ అని, పశువులు మేసే ప్రాంతమని, ఏండ్లుగా ఖాళీగా ఉండటం వల్ల చెట్లు పెరిగాయని మంత్రి శ్రీధర్‌బాబు తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. గతంలో ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో హామీలన్నీ అమలు చేశామని చెప్పారు. కానీ, తెలంగాణలో క్షేత్రస్థాయిలో హామీలు ఎంతవరకు అమలయ్యాయనేది ప్రజలకు తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చెప్పే మాటల్లో విశ్వసనీయత ఎంతనేది ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'నమ్ముకొని అధికారము ఇస్తే నమ్మకము పోగొట్టుకుంటివి పదవి అధికారము బూని పదిలముగా తల బోడిజేస్తివి' అన్న మహాకవి కాళోజీ మాటలను ఇప్పుడు అక్షరాలా నిజం చేసి చూపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ భూముల వ్యవహారం అటవీ, వన్యప్రాణులు, పర్యావరణం, హెచ్‌సీయూకు సంబంధించినది. దీన్ని దారిమళ్లించి, కేవలం రాజకీయ అంశంగా మారిస్తే అంతిమంగా నష్టం తెలంగాణ సమాజానికే. మరి లాభం ఎవరికి అంటే తెలంగాణ ద్రోహులకు, వ్యతిరేకులకు అనేది సుస్పష్టం.

# శతవసంతాల కుసుమాకరం రామరాజు



పల్లెపదాలలో, పామరజనాలలో పరిఢవిల్లిన సమాజ సంస్కృతుల్లోని మహత్త్వాన్ని దాక్షిణాత్య భాషల్లోనే ప్రప్రథమంగా వెలుగులోకి తెచ్చిన క్రాంతదర్శులు ఆచార్య బిరుదురాజు రామరాజు. అనాదృత వాఙ్మయంగా ఈసడించుకున్న జానపదాన్ని అందలాన్నెక్కించి అక్షరాభిషేకం చేసిన అమృతమూర్తులు వారు. జానపదం జ్ఞానపథం అంటూ వివిధ విశ్వవిద్యాలయాల్లో విశిష్ట పరిశోధన విభాగంగా విరాజిల్లుతూ నేటికి మూణ్నాలుగు వందలకుపైగా పరిశోధన గ్రంథాలు వెలువడడానికి నిస్సందేహంగా వారు చూపిన తోవయే రాజమార్గం. మరెన్నో సిద్ధాంత గ్రంథాలకు తెరిచిన ద్వారం వారి సిద్ధాంత గ్రంథం. ఎంత తరచి చూసినా తరగని గనిగా జానపదం ఇంకా ఇంకా విస్తరిస్తూనే ఉంది. తాళీదళ సంపుట ప్రకట కాంతారాలలో మూలుగుతున్న ప్రాచీన సంస్కృతాంధ్ర కావ్యాలనెన్నింటినో సేకరించి వెలుగులోకి తెచ్చిన పరిశోధన తత్పరులు వారు. సంస్కృత 'వసుచరిత్ర', శ్రీకృష్ణదేవరాయల 'జాంబవతీ పరిణయం', శ్రీనాథ కృత 'శివరాత్రి మహాత్యం' (పంచమాశ్వాసం), చింతలపల్లి ఛాయాపతి 'రాఘవాభ్యుదయం', సాయపనేని వెంకటాద్రి నాయకుని 'సకలజీవ సంజీవనం', మధురవాణి 'రామాయణసార తిలకం', కాకతీయ ప్రతాపరుద్రుని 'ఉషా రాగోదయం', వెల్లాల ఉమామహేశ్వరశాస్త్రి 'శృంగారశేఖర భాణం', 'ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధం' మొదలైనవాటిని తొలిసారిగా లోకానికి తెలియజేసిన పరిశోధక వతంసులు వారు. 'మరుగున పడిన మాణిక్యాల'ను 'చరిత్రకెక్కిన చరితార్థులు'గా మార్చగలిగిన వారి పరుసవేదితనం ఆశ్చర్యదాయకం. పారతంత్ర్య శృంఖలాబద్ధమైన సమాజంలో పుట్టి, కాంగ్రెస్ కార్యకర్తగా ప్రజా ఉద్యమాలలో చూపిన తెగువ, కనబరిచిన ఆసక్తి, సమాజ పరిణామ గమనాల పట్ల వారికున్న అవగాహనకు దర్పణం. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యాపకులుగా, ఆచార్యులుగా చూపిన దీక్షాదక్షతలు, కాకతీయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ సమయంలో దాని రూపురేఖలను తీర్చిదిద్దిన వారి సామర్థ్యం.. దూరదృష్టి నేటికీ ఆదర్శప్రాయం. ప్రాచ్యవిద్వన్మహాసభల నిర్వహణలో, జానపద సదస్సులను, సారస్వత శిబిరాలను నడిపించిన తీరులో, పలు సాహిత్య సాంస్కృతిక సంస్థలకు పట్టుకొమ్మ అయి నిలిచిన రీతిలో వారి దార్శనికత సువ్యక్తం. వివిధ విశ్వవిద్యాలయ తెలుగుశాఖలకు పాఠ్యప్రణాళిక సంఘ సభ్యునిగా, పరీక్షకునిగా వారు చేసిన దోహదం అపూర్వం. సంస్కృత సాహిత్యానికి ఆంధ్రుల సేవను ఉగ్గడించినా, గీర్వాణాంధ్ర కావ్యాలను పరిష్కరించినా, ఉర్దూ-తెలుగు నిఘంటువులను నిర్మించినా, ఎన్నెన్నో పరిశోధనా పత్రాలను సమర్పించినా, ఎందరికో పర్యవేక్షకులై మార్గదర్శనం చేసినా ఇంకా ఎడతెగని సాహిత్యపిపాస వారిలో గోచరించి ఆశ్చర్యం గొలిపేది. మొదటి సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టికెట్ లభించినా, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్‌గా ఉన్నతోద్యోగం వచ్చినా వాటిని తోసిరాజని అధ్యాపక వృత్తినే స్వీకరించడం తెలుగు భాషా సంస్కృతుల మీద, అధ్యయన అధ్యాపనల మీద వారికున్న ప్రగాఢ అభిమానానికి తార్కాణం. విద్యాభ్యాస కాలంలో, ఉద్యోగ నిర్వహణలో ఎవరికీ తలవంచని రాజసం, ఎవరినీ యాచించని ఆత్మాభిమానం, నిలబెట్టుకున్న ఆత్మగౌరవం సింహ సదృశంగా మెలిగిన విధానం అనితర సాధ్యం. అపూర్వాంశం. అఖిలభారత స్థాయిలో జాతీయ పరిశోధనాచార్యులుగా వారు పొందిన అరుదైన గౌరవం తెలుగునాట 'అద్వితీయమైనది', నిరుపమానమైనది. శివానంద విశిష్ట పౌరసన్మానం, అజో విభో కందాళ ప్రతిభామూర్తి సత్కారం, తెలుగు విశ్వవిద్యాలయ విశిష్ట పురస్కారం, రాజాలక్ష్మీ ఫౌండేషన్ సన్మానం, సీపీ బ్రౌన్ అకాడమీ సత్కారం మొదలైనవి వారు జీవితంలో పండించుకున్న ఉన్నతత్వానికీ, సాధించుకున్న ఉత్తమత్వానికీ ఎత్తిన జయపతాకలు. సాహిత్య పరిశోధనం, సామాజిక పరిశీలనం, వైయక్తిక జీవనం అంతిమ గమ్యం ఆధ్యాత్మికపుటంచులు చేరుకోవడమేనన్నది వారి జీవితం ద్వారా మనం నేర్చుకోవాల్సిన పాఠం. ఉద్యోగ విరమణ అనంతరం రెండున్నర దశాబ్దాలపాటు 'ఆంధ్రయోగుల సేవ'లో వారు జీవితాన్ని కర్పూరంలా కరిగించుకొన్న తీరు అనితర సాధ్యం. ఏడు సంపుటాలలో 500 దాకా ఆంధ్రయోగుల జీవిత విశేషాలు, వారు చూపిన లీలలను సేకరించి, అక్షరీకరించి అందించిన వారి శ్రమ నాన్యతో దర్శనీయం. నవవిధ భక్తుల్లో స్మరణభక్తికి నిదర్శనం ఈ 'ఆంధ్ర యోగుల' సంపుటాలు సత్యసాయి పాదపద్మాల చెంత సమర్పించుకున్న వారి జీవితం ధన్యం, వారి రచనావ్యాసంగం ధన్యతమం. 1983లో ఎంఏ విద్యార్థిగా చేరిన నన్ను వారు చేరదీసిన తీరు, అజీవం ప్రదర్శించిన వాత్సల్యం ఎంతో అపురూపమైనవి. 1984లో వారి షష్టిపూర్తి ఉత్సవంలో కార్యకర్తగా పనిచేసిన నాకు, వారి అంతిమయాత్రలో చిట్ట చివరిదాకా నిలిచి అశ్రునివాళి అర్పించిన నాకు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని హోదాలో అధికారికంగా వారి శతజయంతి ఉత్సవంలో అంజలి ఘటించే సౌభాగ్యం సిద్ధించడం నిజంగా నాకు ఆనందదాయకం.

# రోజూ ఒక గ్లాస్ మజ్జిగను సేవిస్తే ఇన్ని లాభాలు కలుగుతాయా..?



సాధారణంగా చాలా మంది పెరుగును ఇష్టంగా తింటుంటారు. కానీ మజ్జిగను మాత్రం తీసుకోరు. అందులో నీటి శాతం అధికంగా ఉంటుందని చెప్పి మజ్జిగను సేవించేందుకు అంతగా ఇష్టపడరు. అయితే పెరుగు కన్నా మజ్జిగనే ఎక్కువ ఆరోగ్యకరమైందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలోని వేడిని తగ్గించేందుకు రెండూ ఉపయోగకరమైనవే. కానీ మజ్జిగలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఇది మనకు ఇంకా ఎక్కువ మేలు చేస్తుందని అంటున్నారు. ఇక వేసవి కాలంలో రోజూ ఒక గ్లాస్ మజ్జిగను మధ్యాహ్నం సమయంలో తాగితే ఎంతో మేలు జరుగుతుంది. మజ్జిగ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మజ్జిగను రోజూ సేవించడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..**

మజ్జిగ ప్రో బయోటిక్ ఆహారాల జాబితాకు చెందినది. అందువల్ల మజ్జిగను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల మజ్జిగను రోజూ సేవిస్తే ఎముకలు, దంతాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి మజ్జిగ మంచి ఆహారం అని చెప్పవచ్చు. మజ్జిగలో ప్రోటీన్లు ఎక్కువగా, కొవ్వు తక్కువగా ఉంటాయి. పెరుగుతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తాగితే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో ఆహార్ తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మజ్జిగను తాగడం వల్ల వేసవిలో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. దీంతో వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

మజ్జిగలో అనేక ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మజ్జిగలో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాలు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు మజ్జిగను సేవిస్తుంటే ప్రయోజనం ఉంటుంది. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. మజ్జిగలో ఉండే రైబోఫ్లేవిన్ లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో లివర్‌లో ఉండు వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు రోజూ మజ్జిగను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. చర్మ సంరక్షణకు కూడా మజ్జిగ మేలు చేస్తుంది. మజ్జిగను సేవిస్తుంటే డ్యామేజ్ అయిన చర్మ కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ఇలా మజ్జిగను రోజూ సేవిస్తే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# అదిరే ఫీచర్లతో గ్రాండ్ విటారా నయా వెర్షన్.. ధర ఎంతో తెలిస్తే షాక్








భారతదేశంలో చాలా ఏళ్లుగా మారుతీ సుజుకీ కార్ల కొనుగోలుకు ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతూ ఉన్నారు. ముఖ్యంగా బడ్జెట్ ధరల్లో ఫ్యామిలీ కార్లు అందించే మారుతీ కంపెనీను మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఆదరిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఇటీవల మారుతీ సుజుకీ తన గ్రాండ్ విటారీ 2025ను మార్కెట్‌లోకి రిలీజ్ చేసింది. సూపర్ ఫీచర్స్‌తో పాటు మధ్యతరగతి ప్రజలకు అనువుగా ఉండే ధరతో ఈ కారును లాంచ్ చేశారు. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకీ నయా కారు గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. 2025 గ్రాండ్ విటారా భారతదేశంలో ఇటీవల లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 11.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త మోడల్ మెరుగైన ప్రామాణిక భద్రతా ఫీచర్లతో పాటు అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటుంది.

2025 గ్రాండ్ విటారా భారతదేశంలో ఇటీవల లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 11.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త మోడల్ మెరుగైన ప్రామాణిక భద్రతా ఫీచర్లతో పాటు అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటుంది.

1 / 5

గ్రాండ్ విటారా తాజా అప్‌డేట్ ఇటీవల టయోటా చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌కు చేసిన అప్‌డేట్‌లకు అనుగుణంగా చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

గ్రాండ్ విటారా తాజా అప్‌డేట్ ఇటీవల టయోటా చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌కు చేసిన అప్‌డేట్‌లకు అనుగుణంగా చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

2 / 5

ముఖ్యంగా మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా 2025 అప్‌డేట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో భద్రతకు ప్రయాణికుల తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భద్రతా కిట్ల జాబితాకు యాడ్ చేశారు. వీటిలో ఈఎస్‌పీ, హిల్-అసిస్ట్, డిస్క్ బ్రేక్లు, ఈబీడీ, ఐఎస్‌ఓ ఫిక్స్ ఉన్నాయి.

ముఖ్యంగా మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా 2025 అప్‌డేట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో భద్రతకు ప్రయాణికుల తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భద్రతా కిట్ల జాబితాకు యాడ్ చేశారు. వీటిలో ఈఎస్‌పీ, హిల్-అసిస్ట్, డిస్క్ బ్రేక్లు, ఈబీడీ, ఐఎస్‌ఓ ఫిక్స్ ఉన్నాయి.

3 / 5

2025 మారుతి సుజుకి గ్రాండ్ విటారా కారను కొత్త డెల్టా ప్లస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర రూ. 16.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇవి ఎస్‌యూవీకు సంబంధించిన జీటాం, ఆల్ఫాం, జీటాం (ఓ), ఆల్ఫాం (ఓ) స్టాంగ్ హైబ్రిడ్ లైనప్‌లో చేరాయి.

2025 మారుతి సుజుకి గ్రాండ్ విటారా కారను కొత్త డెల్టా ప్లస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర రూ. 16.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇవి ఎస్‌యూవీకు సంబంధించిన జీటాం, ఆల్ఫాం, జీటాం (ఓ), ఆల్ఫాం (ఓ) స్టాంగ్ హైబ్రిడ్ లైనప్‌లో చేరాయి.

4 / 5

మారుతి సుజుకి గ్రాండ్ విటారా నయా వేరియంట్లలో సన్రూఫ్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ అప్‌డేట్‌తో వచ్చిన ఇతర లక్షణాలను పరిగణలోకి తీసుకుంటే 8 వే పవర్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఏటీ వేరియంట్లలో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఎల్ఈడీ క్యాబిన్ ల్యాంప్‌లతో పాటు బ్యాక్ డోర్ సన్ షేడ్లు ఉన్నాయి.

మారుతి సుజుకి గ్రాండ్ విటారా నయా వేరియంట్లలో సన్రూఫ్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ అప్‌డేట్‌తో వచ్చిన ఇతర లక్షణాలను పరిగణలోకి తీసుకుంటే 8 వే పవర్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఏటీ వేరియంట్లలో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఎల్ఈడీ క్యాబిన్ ల్యాంప్‌లతో పాటు బ్యాక్ డోర్ సన్ షేడ్లు ఉన్నాయి.

# అపార్టుమెంటులో ఉంటే జీఎస్టీ కట్టాలా.. నిబంధనలు ఏమి చెబుతున్నాయంటే..?



దేశంలోని ప్రతి ఒక్కరికీ సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జీఎస్టీ) గురించి తెలిసిందే. వినియోగదారులందరూ కేంద్రం విధించిన ఈ పరోక్ష పన్నును చెల్లిస్తూ ఉంటారు. దీని ద్వారా విడివిడిగా ఉన్న పన్నులను ఒకే రూపంలోకి తీసుకువచ్చారు. వస్తువులు కొనుగోలు చేసినప్పుడు, వివిధ సేవలు పొందినప్పుడు వాటికి ధరకు అదనంగా జీఎస్టీ చెల్లించాలి. అయితే అపార్టుమెంట్ నిర్వహణ మొత్తం పరిమితి దాటితే కూడా జీఎస్టీ కట్టాల్సి ఉంది. ఆ నిబంధనలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఒక హౌసింగ్ సొసైటీ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షలు దాటితే, వ్యక్తిగతంగా ఫ్లాట్ యజమాని నెలకు రూ.7500 కంటే ఎక్కువ నిర్వహణ వెచ్చిస్తుంటే జీఎస్టీ నిబంధనలు వర్తిస్తాయి. దాని ప్రకారం సుమారు 18 శాతం జీఎస్టీ కట్టాలి. దీని వల్ల ఫ్లాట్ యజమానుల ఖర్చులు మరింత పెరుగుతాయని, ఆర్థిక భారంగా మారతాయని చెబుతున్నారు. జనవరి 2018లో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 25వ సమావేశంలో హౌసింగ్ సొసైటీలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకున్నారు. ఫ్లాట్ నిర్వహణ చార్జీల మినహాయింపు పరిమితిని నెలకు రూ.5 వేల నుంచి రూ.7500కు పెంచారు. ఉదాహరణకు ఫ్లాట్ నిర్వహణ కోసం నెలకు రూ.9 వేలు చెల్లిస్తుంటే, మీ సొసైటీ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షల కంటే ఎక్కువ ఉంటే మీకు జీఎస్టీ వర్తిస్తుంది. అదనంగా రూ.1,620 జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. దాని వల్ల మీ నెలవారీ ఫ్లాట్ ఖర్చు సుమారు రూ.10, 620 అవుతుంది. జీఎస్టీ విధింపుపై అపార్టుమెంటు నివాసితుల్లో కొంత అయోమయం నెలకొంది. దీంతో ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ రిలేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ కార్యాలయం స్పష్టత నిచ్చింది. దాని ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో ఆర్ డబ్ల్యూఏ మొత్తం టర్నోవర్ రూ.20 లక్షలు దాటకుండా, అదే సమయంలో ఒక్కో సభ్యుడి మెయింటినెన్స్ చార్జీలు నెలకు రూ.7500 కన్నా తక్కువగా ఉంటే జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం. ఆ మొత్తం దాటితే మాత్రం తప్పకుండా కట్టాల్సి ఉంటుంది. అపార్టుమెంట్లు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్ డబ్ల్యూఏ)లో రెండు కంటే ఎక్కువ ఫ్లాట్లు కలిగిన వారికి కూడా కొన్ని నిబంధనలు అమలవుతాయి. వీరికి పన్నును ఎలా లెక్కించాలనే దానిపై కూడా క్లారిటీ లభించింది. ఈ సందర్భాల్లో ప్రతి సభ్యుడికి నెలకు రూ.7500 గరిష్ట పరిమితిని అతడి యాజమాన్యంలోని ప్రతి రెసిడెన్సియల్ అపార్టుమెంట్ కు విడిగా వర్తింపజేస్తారు. కాగా.. నివాసితులు ముందుగా అపార్టుమెంటు లేదా ఆర్ డబ్ల్యూఏని జీఎస్టీ కింద నమోదు చేశారో, లేదో తెలుసుకోవాలి. వారి హౌసింగ్ సొసైటీ వార్షిక టర్నోవర్ లెక్కలను గమనించాలి. ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనాలను నివాసితులను అందించవచ్చో లేదో చర్చించాలి.

# ఆ బ్యాంకుల్లో ఎఫ్‌డీతో అధిక ఆదాయం.. నమ్మలేని వడ్డీ రేటు ఇదే..!



ప్రజలకు నమ్మకమైన పెట్టుబడి మార్గాలలో ఫిక్స్ డ్ డిపాజిట్లదే (ఎఫ్ డీలు) ఎప్పుడూ అగ్రస్థానం. వివిధ బ్యాంకులు అందించే ఎఫ్ డీలపై ఎప్పుడూ ఆసక్తి చూపిస్తారు. వివాహం, చదువు, భవిష్యత్తు అవసరాల కోసం ఈ పథకాలతో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఆధునిక కాలంలో స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్ తదితర ఎన్నో పెట్టుబడి పథకాలు అందుబాటులోకి వచ్చాయి. అయినా ఎఫ్ డీలపైనే ప్రజలకు నమ్మకం ఎక్కువ. అయితే ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపోరేటును తగ్గించడంతో అన్ని బ్యాంకులు తమ వడ్డీరేట్లను కిందకు దించాయి. దీంతో ఎఫ్ డీలపై కూడా వడ్డీరేటు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో రూ.3 కోట్ల డిపాజిట్లపై హెచ్ డీఎఫ్ సీ, ఐసీఐసీఐ, ఎస్ బీఐ అందిస్తున్నవడ్డీరేటు వివరాలు ఇలా ఉన్నాయి. నిర్ణీత కాలానికి వడ్డీతో సహా అసలు తీసుకునే అవకాశమున్న ఫిక్స్ డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లు ఎక్కువ ఆధారపడతారు. వాటి నుంచి వచ్చే వడ్డీరేటు లెక్కించుకుని, ఎక్కువ ఇచ్చే బ్యాంకులో డబ్బులను ఇన్వెస్ట్ చేస్తారు. కాగా.. రూ.3 కోట్ల డిపాజిట్లపై కాలపరిమితి ఆధారంగా హెచ్ డీఎఫ్ సీ బ్యాంకులో 7.75 శాతం, ఐసీఐసీఐలో 7.85 శాతం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 7.50 శాతం వడ్డీని అందిస్తున్నారు. ఆ వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

హెచ్ డీఎఫ్ సీ

ఏడు రోజుల నుంచి 14 రోజుల వరకూ సాధారణ ప్రజలకు 3 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం వడ్డీ అందిస్తున్నారు.

ఏడాది నుంచి 15 నెలల కంటే తక్కు కాలపరిమితి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 6.60 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.10 శాతం.

రెండేళ్ల నుంచి 2 ఏళ్ల 11 నెలల కన్నా తక్కువ సమయంలో సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

మూడేళ్ల నుంచి నాలుగేళ్ల ఏడు నెలల కంటే తక్కువ కాలపరిమితికి సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

ఐదేళ్ల ఒక్క రోజు నుంచి పదేళ్ల వరకూ సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

స్టేట్ బ్యాంకు

ఏడు రోజుల నుంచి 45 రోజుల వరకూ సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 4 శాతం వడ్డీ అందిస్తారు.

ఏడాది నుంచి రెండేళ్ల కంటే తక్కువ కాలపరిమితికి సాధారణ ప్రజలకు 6.70 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం.

రెండేళ్ల నుంచి మూడేళ్ల కంటే తక్కువ సమయం డిపాజిట్లపై 6.90 శాతం, 7.40 శాతం

మూడేళ్ల నుంచి ఐదేళ్ల డిపాజిట్లపై 6.75 శాతం, 7.25 శాతం.

ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకూ సాధారణ ప్రజలకు 6.50 శాతం, సినియర్ సిటిజన్లకు7.50 శాతం వడ్డీ ఇస్తారు.

ఐసీఐసీఐ

ఏడు నుంచి 29 రోజుల వరకూ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం.

ఏడాది నుంచి 15 నెలల కంటే తక్కువ సమయానికి 6.70 శాతం, 7.20 శాతం.

18 నెలల నుంచి రెండేళ్ల వరకూ 7.25 శాతం, 7.75 శాతం.

రెండేళ్ల ఒక్క రోజు నుంచి ఐదు సంవత్సరాల వరకూ 7 శాతం, 7.50 శాతం.

ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకూ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 6.90 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.40 శాతం వడ్డీ అందిస్తారు.

# డీజిల్‌కు తగ్గిన డిమాండ్.. మందగించిన దేశ ఆర్థికం?

## నాలుగేండ్ల కనిష్ఠానికి వినియోగపు వృద్ధి



ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశీయంగా డీజిల్‌కు డిమాండ్ పెద్ద గా పెరిగిన దాఖలాలు లేవు. దేశ ఆర్థిక కార్యకలాపాల అంచనా సూచికల్లో ఒకటిగా ఉన్న డీజిల్ వినియోగం వృద్ధి.. ఏకంగా నాలుగేండ్ల కనిష్ఠానికి క్షీణించడం గమనార్హం. 2020-21 తర్వాత గడిచిన ఏడాది కాలమే డీజిల్ వినియోగం కేవలం 2 శాతం పెరిగి 91.4 మిలియన్ టన్నులకు పరిమితమైనట్టు కేంద్ర చమురు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పీపీఏసీ) తాజాగా తెలియజేసింది. ఇది 2023-24తో పోల్చితే 4.3 శాతం, 2022-23తో చూస్తే 12.1 శాతం తక్కువ కావడం మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు.


**ఇదీ సంగతి..**

దేశీయంగా చమురు వినియోగంలో డీజిల్ వాటా దాదాపు 40 శాతం. భారీ ట్రక్కులు, లారీలు.. పెద్ద పెద్ద యంత్రాలు నడిచేది ఇప్పటికీ డీజిల్‌తోనే. దీంతో డీజిల్ వినియోగంలో స్వల్ప పెరుగుదల.. దేశంలో దిగజారుతున్న తయారీ, పడిపోతున్న రవాణా కార్యకలాపాలకు నిదర్శనంగా నిలుస్తున్నదని మెజారిటీ మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నిజానికి విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) వినియోగం భారత్‌లో ఏటేటా పెరుగుతూపోతున్నది. కానీ ఈవీలు ఎక్కువగా ద్విచక్ర వాహనాలు, కార్ల విభాగానికే పరిమితమవుతున్నాయి. దీనికి తగ్గట్టు ఇప్పటికీ దేశంలో వస్తూత్పత్తులు, ఇతరత్రా రవాణాకు చిన్నవైనా.. పెద్దవైనా నాలుగింటా మూడొంతులు ఇంకా డీజిల్ ఆధారిత వాహనాలనే వాడుతున్నామని పరిశ్రమ వర్గాలు సైతం చెప్తున్నాయి. సాధారణంగా పెరుగుతున్న జనాభా, దానికి అనుగుణంగా విస్తరిస్తున్న మార్కెట్ అవసరాల దృష్ట్యా డీజిల్ వాడకం కూడా పెరగాలి. అయితే ఇందుకు భిన్నంగా వాస్తవ గణాంకాలుండటం.. దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనానికి సంకేతాలేనన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.

**తగ్గిన నాఫ్తా డిమాండ్**

పరిశ్రమల్లో వాడే నాఫ్తా వినియోగం కూడా గత ఆర్థిక సంవత్సరం అంతకుముందుతో పోల్చితే 4.8 దిగజారి 13.15 మిలియన్ టన్నులుగానే ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. ఫ్యూయెల్ ఆయిల్ వాడకం సైతం దాదాపు 1 శాతం క్షీణించి 6.45 మిలియన్ టన్నులుగానే ఉన్నది. అలాగే రోడ్ల నిర్మాణంలో వాడే బిటుమెన్ వినియోగం 5.4 శాతం తగ్గి 8.33 మిలియన్ టన్నులుగా ఉన్నది. అయితే గత ఆర్థిక సంవత్సరం దేశీయంగా పెట్రోల్ వాడకం 7.5 శాతం పెరిగి 40 మిలియన్ టన్నులను తాకింది. ఎల్‌పీజీ డిమాండ్ కూడా 5.6 శాతం ఎగిసి 31.32 మిలియన్ టన్నులకు చేరింది. విమానాల్లో జెట్ ఇంధన వాడకం 9 శాతం ఎగబాకి 9 మిలియన్ టన్నులుగా నమోదైంది. పెట్రోలియం కోక్ డిమాండ్ 8.6 శాతం పెరిగితే, లూబ్రికెంట్స్, గ్రీజులు 12.3 శాతం ఆదరణను చూశాయి. మొత్తంగా డీజిల్ దెబ్బకు గత ఆర్థిక సంవత్సరం చమురు వినియోగ వృద్ధి కరోనా విజృంభించిన 2019-20, 2020-21ని మినహాయిస్తే దశాబ్దం కనిష్ఠానికే పతనమైనట్టు చెప్పుకోవచ్చు..

# కొత్త టోల్ పాలసీ విధానంపై కీలక ప్రకటన చేసిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ..!




కొత్త టోల్ పాలసీ విధానంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ ప్రభుత్వం తీసుకురాబోతున్న కొత్త టోల్‌తో ఇబ్బందులన్నీ తొలగిపోతాయన్నారు. కొత్తగా ప్రవేశపెట్టబోతున్న టోల్ విధానంలో శాటిలైట్ ట్రాకింగ్, వెహికిల్ నంబర్ ప్లేట్ గుర్తింపు తదితర సాంకేతికను సైతం ఉపయోగించనున్నట్లు ప్రకటించారు. దాంతో నేరుగా బ్యాంకు ఖాతా నుంచి టోల్ మొత్తం డెబిట్ అవుతుందని.. ఇక మాన్యువల్‌గా టోల్ వసూలు చేయాల్సిన అవసరం ఉండదన్నారు. ముంబయి దాదర్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలోనే దేశవ్యాప్తంగా టోల్ బూత్‌లను తొలగిస్తామని పునరుద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త టోల్ విధానంపై పనిచేస్తోందని, ఇది త్వరలో అమలు చేయబడుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం వివరాలన్నీ ఇప్పుడే చెప్పలేనని.. మరో 15 రోజుల్లో కొత్త టోల్ పాలసీని ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత టోల్ సిస్టమ్‌పై ఫిర్యాదులు ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంబయి-గోవా హైవే నిర్మాణ పనులు జూన్ వరకు పూర్తవుతాయన్నారు. ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్న హైవే ఇదని.. పనులు పూర్తయితే ప్రజలకు, కొంకణ్ వైపు వెళ్లేవారికి ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. దేశ మౌలిక సదుపాయాల మాట్లాడుతూ రాబోయే రెండేళ్లలో భారత రోడ్లు మెరుగ్గా మారుతాయని గడ్కరీ పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో హైవేలు, రోడ్‌నెట్‌వర్క్ మెరుగవడం చాలా కీలకమని.. ఈ దిశగా ప్రభుత్వం వేగంగా పని చేస్తుందన్నారు. ముంబయి-గోవా మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారి ఈ రెండు ప్రదేశాల మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. కొంకణ్ ప్రాంతంలో అభివృద్ధి వేగానికి కొత్త ఊపునిస్తుందని.. చాలా కాలంగా అసంపూర్తిగా ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో అనేక అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. జూన్ నాటికి రోడ్డు నిర్మాణ పనులు వందశాతం పూర్తి చేస్తామన్నారు. భూసేకరణ, కోర్టు కేసులు, పరిహారం సంబంధిత సమస్యలపై వివాదాల కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. ప్రస్తుతం, వివాదాలన్నీ పరిష్కారమయ్యాయని.. పనులు ఊపందుకున్నాయన్నారు. దేశ మౌలిక సదుపాయాలలో ఉన్న సవాళ్లపై స్పందిస్తూ.. ఢిల్లీ-జైపూర్, ముంబయి-గోవా వంటి హైవేలు ఇప్పటికీ రోడ్లు రహదారులశాఖకు 'బ్లాక్ స్పాట్స్'గా పేర్కొన్నారు. నిజాలు చెబితే ప్రజలు నమ్మకపోవచ్చునని వ్యాఖ్యానించారు.

# స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. 76వేలు దాటిన సెన్సెక్స్..



భారత స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాలు.. చైనా-అమెరికా వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. తాజాగా ట్రంప్ సుంకాల అమలను మూడునెలలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో మార్కెట్లలో సందడి కనిపించింది. దాదాపు మూడురోజుల తర్వాత మంగళవారం మార్కెట్లు మొదటి నుంచి చివరకు వరకు లాభాల్లో ట్రేడయ్యాయి. చాలారోజుల తర్వాత సెన్సెక్స్ మళ్లీ 76వేల మార్క్‌ని దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,157.26 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. మార్కెట్ మొదలైన ప్రారంభమైన కొద్దిసేపట్లోనే సెన్సెక్స్ దాదాపు 1600 వరకు పెరిగింది. ఇంట్రాడేలో 76,435.07 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,907.63 పాయింట్ల వరకు చేరింది. చివరకు 1,577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 500 పాయింట్లు పెరిగి 23,328.55 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి మూడు శాతం పెరిగాయి. రియల్టీ ఇండెక్స్ ఐదుశాతానికిపైగా పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ నిఫ్టీలో భారీగా లాభాలను ఆర్జించగా.. హెచ్‌యూఎల్, ఐటీసీ నష్టపోయాయి.

## రోజురోజుకు పెరుగుతున వేడి..!

# ఏసీ, కూలర్లకు భారీగా డిమాండ్..!




వేసవిలో కన్స్యూమర్ డ్యూరబుల్ కంపెనీల అమ్మకాలు పెరుగుతున్నాయి. గతేడాది భారీగా ఉష్ణోగ్రతలు నమోదైన నేపథ్యంలో అమ్మకాలు పెరిగాయి. ఈ సంవత్సరం సైతం వేడి పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు. దాంతో ఈ ఏడాది ఏసీలు 30 నుంచి35 శాతం, కూలర్లు 10శాతం, రిఫ్రిజిరేటర్ల అమ్మకాలు పది నుంచి 15శాతం వృద్ధి నమోదవుతుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. దాంతో కూడా అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. గత సంవత్సరం లాగే.. ఈ ఏడాది వేసవికాలంలో వేడిగా ఉంటుందని గోద్రేజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ బిజినెస్ హెడ్, ఈవీపీ కమల్ నంది తెలిపారు. ఈ క్రమంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్లకు డిమాండ్ పెరుగుతోన్నది. వేసవిలో ముఖ్యంగా ఏసీలకు డిమాండ్ ఉన్నత వర్గాలకే పరిమితం కాకుండా.. అన్ని తరగతుల్లోనూ పెరుగుతున్నది. ఏసీ పరిశ్రమ 30 నుంచి 35శాతం, రిఫ్రిజిరేటర్లలో 10 నుంచి 15 శాతం వృద్ధిని నమోదు చేసింది. రాబోయే వేసవి కాలంలో ఏసీ అమ్మకాలలో 50 నుంచి 70 శాతం వాల్యూమ్ వృద్ధిని, రిఫ్రిజిరేటర్లలో 25 నుంచి 30 శాతం వాల్యూమ్ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హైయర్ అప్లయెన్స్ ఇండియా అధ్యక్షుడు ఎన్ఎస్ సతీశ్ పేర్కొన్నారు. వేసవిలో ఉష్ణోగత్రలు గరిష్ఠ స్థాయిలో ఉండడంతో శతలీకరణ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందన్నారు. వినియోగదారులు సమర్థవంతమైన, స్మార్ట్, అనుకూలమైన, అధిక నాణ్యత గల ఉత్పత్తులను డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 6 శాతం తగ్గిందని కమల్ నంది తెలిపారు. దిగుమతి చేసుకుంటున్న ముడి సరుకు, దేశీయ మార్కెట్ నుంచి సేకరించిన వస్తువుల ధర పెరుగుదల కారణంగా ఇన్‌పుట్ ఖర్చు పెరిగిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అన్ని కంపెనీల ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఈ సారి పరిశ్రమ ఏసీ భాగాలు, కాంప్రెసర్ల రవాణాలో జాప్యం జరిగే అవకాశం ఉందని.. దాని కారణంగా ఏసీ ఉత్పత్తులపై ప్రభావం పడే అవకాశం ఉందని మార్కెట్ పండితులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు పన్నుల నుంచి మినహాయింపు ఇవ్వడం, ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో డిమాండ్ పెరిగే అవకాశం ఉందని సతీశ్ పేర్కొన్నారు. ముఖ్యంగా మన్నికైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందన్నారు. ఆర్‌బీఐ రెండోసారి వడ్డీ రేట్లను తగ్గించడం, ద్రవ్యోల్బణం ఒత్తిడిని తగ్గించడం డిమాండ్ పెంచేందుకు సహాయపడుతుందని కేర్ ఏజ్ రేటింగ్ చీఫ్ ఎకనామిస్ట్ రజనీ సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ డిమాండ్‌లో మందగమనం ఉందని.. వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువగా ఉండడం, రాబోయే సీజన్‌లో రుతుపవనాల సీజన్‌లో వర్షపాతం సాధారణంగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

# సినిమా చిత్రం

## మెగా హీరోల రెండు సినిమాలు.. క్లారిటీ వచ్చేదెప్పుడో?





మెగా ఫ్యామిలీకి చెందిన హీరోలంతా తమ సినిమాలతో బిజీ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. షూటింగ్స్ లో పాల్గొంటూ మూవీస్ ను కంప్లీట్ చేస్తున్నారు. థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. అదే సమయంలో తమ అభిమాన హీరోల చిత్రాల కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్.

అయితే మెగా ఫ్యామిలీకి చెందిన ఇద్దరు బడా హీరోల రెండు సినిమాల రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ రావడం లేదని చెప్పాలి. ఇప్పటికే ఆ సినిమాల రిలీజ్ వాయిదా పడినా.. కొత్త విడుదల తేదీలపై మాత్రం అందరిలో సందిగ్ధత నెలకొంది. అవే మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు చిత్రాలు.

వశిష్ట దర్శకత్వం వహిస్తున్న విశ్వంభర.. మూవీ నిజానికి సంక్రాంతి కానుకగా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల వేసవికి వాయిదా పడింది. దీంతో టాలీవుడ్ లక్కీ డేట్ మే 9వ తేదీన సినిమా రిలీజ్ అవుతుందని అంచనా వేశారు. రీసెంట్ గా ప్రకటన కూడా వస్తుందని అనుకున్నారు. కానీ అలా ఏం జరగలేదు.ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. ప్రస్తుతం చిరు తన అప్ కమింగ్ మూవీతో బిజీ అయిపోయారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా పూజా కార్యక్రమాలు ఇటీవల జరిగాయి. కానీ విశ్వంభర రిలీజ్ పై క్లారిటీ లేదు. డిజిటల్ రైట్స్ డీల్ సెట్ అయ్యాకే మూవీ విడుదల తేదీ కన్ఫర్మ్ అవుతుందని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది.మరోవైపు, హరిహర వీరమల్లు మూవీ స్టార్ట్ అయ్యి చాలా ఏళ్లు అవుతుంది. పలు కారణాల వల్ల సినిమా బాగా లేట్ అయింది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్.. ఆంధ్ర రాజకీయాల్లో బిజీగా మారడంతో మూవీ హెూల్డ్ లోకి వెళ్ళిపోయింది. రీసెంట్ గా కొద్ది రోజుల క్రితం షూటింగ్ రీస్టార్ట్ అయింది. శరవేగంగా చిత్రీకరణను చేశారు మేకర్స్.కానీ పూర్తి చేయడానికి మరో 12 రోజుల పాటు పవన్ డేట్స్ ఇవ్వాల్సి ఉందట. అయితే నిజానికి హరిహర వీరమల్లు.. మార్చి 28న రిలీజ్ కావాల్సి ఉంది. కానీ మే9కి వాయిదా వేశారు మేకర్స్. ఇప్పుడు ఆ డేట్ న కూడా సినిమా రిలీజ్ అవ్వదేమోనని అంతా అనుమానపడుతున్నారు. మళ్లీ వాయిదా పడుతుందని అంటున్నారు.మే 9న నితిన్ తమ్ముడు, శ్రీ విష్ణు సింగిల్, బెల్లంకొండ శ్రీనివాస్ భైరవం సినిమాలు రిలీజ్ కానున్నాయి. దీంతో హరిహర వీరమల్లు.. మే నుంచి కూడా పోస్ట్ పోన్ అవుతుందని చెబుతున్నారు. మొత్తానికి విశ్వంభర, హరిహర వీరమల్లు చిత్రాల రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ లేనట్లే. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

## 60లో 30 ఆయనకే ఇచ్చారట..!



'తంగలాన్' నిరాశ పరచడంతో విక్రమ్ ఫ్యాన్స్ 'వీర ధీర శూర 2' సినిమాపై చాలా అంచనాలు పెంచుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విక్రమ్‌కి టైం కలిసి రావడం లేదు. ఎంత కష్టపడ్డా ఫలితం దక్కడం లేదు. ప్రతి సినిమాకి పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. దాంతో వీర ధీర శూర సినిమా ఫలితం ఎలా ఉంటుందా అనే అనుమానాలు కొందరు వ్యక్తం చేస్తే, కొందరు ఫ్యాన్స్ మాత్రం ఈ సినిమాపై చాలా నమ్మకంతో ఎదురు చూశారు. విక్రమ్ తన ప్రతి సినిమాకు ఎలా అయితే కష్టపడుతాడో ఈ సినిమా కోసం కూడా కష్టపడ్డాడు. అయితే మరోసారి విక్రమ్‌కి బ్యాడ్ టైం కంటిన్యూ అయింది. ఈ సినిమా ఆర్థిక ఇబ్బందుల కారణంగా విడుదల సమయంలో కాస్త ఇబ్బందులు ఎదుర్కొంది. 'వీర ధీర శూర 2' సినిమా ఆర్థిక ఇబ్బందుల కారణంగా విడుదల రోజు కోర్ట్ స్టేను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే నిర్మాతలు వేగంగా స్పందించడంతో ఆ రోజు సాయంత్రం వరకు స్టే ఎత్తి వేయడం, థియేటర్‌లో సినిమా రిలీజ్ కావడం జరిగింది. వీర ధీర శూర 2 సినిమాకు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురయ్యాయి అనే ప్రచారం జరిగిన నేపథ్యంలో అసలు ఈ సినిమా బడ్జెట్ ఎంత అనే చర్చ మొదలైంది. చిత్ర యూనిట్ సభ్యులు ఇటీవల బడ్జెట్‌తో పాటు విక్రమ్ పారితోషికం, ఇతర సినిమా మేకింగ్ కాస్ట్ గురించి అనధికారికంగా చెప్పుకొచ్చారు. ఆఫ్ ది రికార్డ్ లెక్కల ప్రకారం వీర ధీర శూర 2 సినిమా కోసం నిర్మాతలు రూ.60 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ఖర్చు చేసిన మొత్తం రూ.60 కోట్లలో విక్రమ్‌కి పారితోషికంగా రూ.30 కోట్లు ఇచ్చారని తెలుస్తోంది. మిగిలిన రూ.30 కోట్లతో ఇతర నటీ నటుల పారితోషికాలు ఇవ్వడంతో పాటు, సినిమా మేకింగ్‌కి ఖర్చు చేశారని తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. కేవలం 30 కోట్లలో నటీనటుల పారితోషికాలు, మేకింగ్ ఎలా సాధ్యం అంటూ ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమా మీడియం రేంజ్ బడ్జెట్‌తో రూపొందిన కారణంగా నిర్మాతలు సేఫ్ అని కోలీవుడ్ వర్గాల్లో బలంగా టాక్ వినిపిస్తుంది. తమిళనాట సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో మంచి వసూళ్లు నమోదు అవుతున్నాయి.

మోహన్‌లాల్ నటించిన ఎల్ 2 : ఎంపురాన్ సినిమా ఉన్నప్పటి ఉన్నకీ ఈ సినిమాకు డీసెంట్ ఓపెనింగ్స్ నమోదు అయ్యాయట. ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కిన నేపథ్యంలో ప్రీక్వెల్‌ను చేస్తామంటూ దర్శకుడు ఎస్ యు అరుణ్ కుమార్ ప్రకటించాడు. విభిన్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన వీర ధీర శూర 2 సినిమా విక్రమ్ ఫ్యాన్స్‌కి సంతృప్తిని కలిగించింది అని తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తెలుగులోనూ విడుదలైన ఈ సినిమాకు పెద్దగా పాజిటివ్ రెస్పాన్స్ రాలేదు, దాంతో వసూళ్లు సైతం అంతంత మాత్రమే ఉన్నాయి. వరుస ఫ్లాప్స్ పడ్డా విక్రమ్ రూ.30 కోట్ల పారితోషికం అందుకోవడం ఆశ్చర్యంగా ఉందని కొందరు కామెంట్ చేస్తుంటే, యంగ్ హీరోలకు సమానంగా విక్రమ్ మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరు కుంటున్నారు.

## ప్రభాస్ తో మళ్లీ బాలీవుడ్ బ్యూటీ.. సో లక్కీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఓవైపు మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ ను.. మరోవైపు హను రాఘవపూడి డైరెక్షన్ లో పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంప్లీట్ చేస్తున్నారు. త్వరలోనే ఆ రెండు సినిమాలతో థియేటర్లలో సందడి చేయనున్నారు మన డార్లింగ్. అయితే హను రాఘవపూడి మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వరుస షెడ్యూళ్లతో మేకర్స్ చిత్రీకరణను త్వరగా పూర్తి చేసే యోచనలో ఉన్నారు. ఇప్పటికే ఆ సినిమాలో హీరోయిన్ గా కొత్త అందం ఇమాన్వీని ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. ఇన్ స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ అయిన ఆమె.. ప్రభాస్ మూవీతో ఎంట్రీ ఇస్తోంది. ఇప్పుడు ఆ మూవీలో మరో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీని ఫిక్స్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. రీసెంట్ గా దిశా పటానీని మేకర్స్ సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు కూడా జరిగినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఆమెను ఇప్పటికే ఫిక్స్ చేశారని మరికొందరు కామెంట్లు పెడుతున్నారు.



అయితే దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. అదే సమయంలో దిశా పటానీ ఓకే చెబితే.. ఆమె మరోసారి ప్రభాస్ తో జత కట్టినట్లు అవుద్దన్న విషయం తెలిసిందే. ఇప్పటికే కల్కి మూవీలో ప్రభాస్, దిశా పటానీ స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇప్పుడు హను రాఘవపూడి మూవీలో మళ్లీ జోడీగా నటించనున్నట్లు సమాచారం. ఆ సినిమా తర్వాత కల్కి 2898 ఏడీ సీక్వెల్ లో కూడా ప్రభాస్, దిశా పటానీ జోడీగా సందడి చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అందుకు దిశా ఓకే చెప్పేసిందని టాక్ వినిపిస్తోంది. త్వరలో స్టార్ట్ కానున్న షూటింగ్ లో కూడా పాల్గొనుందని తెలుస్తోంది. అలా టాలీవుడ్ లో అమ్మడు బిజీ కానుందన్నమాట. దిశా విషయానికొస్తే.. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని లైమ్ లైట్ లోకి వచ్చింది. ఆ తర్వాత మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లోఫర్ సినిమాతో టాలీవుడ్ హీరోయిన్ గా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో బాలీవుడ్ కు షిఫ్ట్ అయిన బ్యూటీ.. కల్కి మూవీతో మళ్లీ అడుగు పెట్టింది. ఇప్పుడు ఇక్కడ మంచి అవకాశాలు అందుకుంటోంది!

## దుమ్ముదులుపుతున్న చిన్న సినిమా

కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు స్టార్ హీరో సినిమానా?, స్టార్ డైరెక్టర్ సినిమానా? అని చూడటం లేదు. చిన్న సినిమా అయినా సరే కంటెంట్ ఆలోచింపజేసే విధంగా ఉంటే ఆ సినిమాలకు బ్రహ్మరథం పడుతున్నారు. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నారు. ఇది చాలా సినిమాల విషయంలో రుజువైంది కూడా. తాజాగా మరోసారి చిన్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతూ కలెక్షన్‌ల వర్షం కురిపిస్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై నిర్మించిన తాజా చిత్రం %-%కోర్ట్ : స్టేట్ వర్సెస్ నోబడీ%-%. ప్రియదర్శి కీలక పాత్రలో నటించగా హర్షా రోషన్, శ్రీదేవి, శివాజీ ప్రధాన పాత్రల్లో నటించారు. థియేటర్‌కి తక్కువ.ఓటీటీకి ఎక్కువ అనే కామెంట్‌లు నిర్మాణం నుంచే వినిపించినా సినిమాపై నమ్మకంతో హీరో నాని ఈ మూవీని థియేట్రికల్ రిలీజ్ చేయడం తెలిసిందే. ఎలాంటి అంచనాలు లేకుండా మార్చి 14న విడుదైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తూ విమర్శకులని విస్మయానికి గురి చేస్తోంది. పది కోట్లలోపు బడ్జెట్‌తో కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటి వరకు రూ.50 కోట్లకు పైనే రాబట్టింది. ఓవర్సీస్‌లోనూ సత్తాచాటుతూ వన్ మిలియన్‌మార్కుని దాటేసి అక్కడ కూడా దుమ్ముదులిపేస్తోంది. ఇక ఇదే తరహాలో మరో చిన్న సినిమా కూడా బాక్సాఫీస్‌ని రఫ్ఫాడించేస్తోంది. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ నటించిన మూవీ %-%మ్యాడ్ స్క్వేర్‌ది.%-%. మ్యాడ్ మూవీకి సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకొచ్చిం లాజిక్‌లతో సంబంధంలేకుండా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. లడ్డుగాని పెళ్లి నేపథ్యంలో సాగే వినోదాత్మక కథగా ఆద్యంత యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు కళ్యాణ్ శంకర్ రూపొందించారు. రిలీజ్ రోజు మిక్స్డ్ టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ తొలి రోజు వసూళ్లతో ఆశ్చర్యపరిచింది. ఇప్పటి వరకు ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా 60 కోట్లకు పైనే రాబట్టడం విశేషం. ఇలా చిన్న సినిమాలుగా విడుదలై వరల్డ్ వైడ్‌గా ఈ రెండు సినిమాలు కాసుల వర్షం కురిపిస్తుండటంతో చిన్న సినిమాల నిర్మాతలు మరింత జోష్‌తో మరిన్ని చిన్న చిత్రాలని నిర్మించడానికి ముందుకొస్తుండటం విశేషం.




## అందమైన స్టైలిష్ బేబమ్మ!



ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ సరసన నిలిచింది. మొదటి సినిమా సూపర్ హిట్ కావడంతో అర డజనుకు పైగా సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. ఉప్పెన తర్వాత కూడా ఈమె నటించిన రెండు మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కానీ ఆ తర్వాత నుంచి ఈమె డౌన్ ఫాల్ మొదలైంది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడి యొక్క క్రేజ్ తగ్గింది. ఇటీవల ఈమెకు తెలుగులో సినిమా ఛాన్స్‌లే దక్కడం లేదు. అయితే తమిళ్, మలయాళంలో ఈమె సినిమాలు చేస్తోంది. తెలుగులో చివరగా ఈమె శర్వానంద్‌తో కలిసి మనమే సినిమాతో వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచింది. అయితే ఓటీటీలో ఈ సినిమాకు మంచి స్పందన దక్కింది. సోషల్ మీడియాలో కృతి శెట్టికి మంచి ఫాలోయింగ్ ఉంది. ఈమె నటించిన సినిమాల వల్ల కంటే సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తుంది. దాదాపుగా 9 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో కలిగి ఉన్న ఈమె తన ఫాలోవర్స్ కోసం అందమైన ఫోటోలను రెగ్యులర్‌గా షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి ఈమె తన అందమైన స్టైలిష్ లుక్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఒక అవార్డ్ వేడుకలో కృతి శెట్టి ఈ స్టైలిష్ ఔట్ ఫిట్‌లో కనిపించింది. బోల్డెన్ కలర్‌లో టాప్‌తో బ్లాక్ కలర్ బోటమ్‌తో కృతి శెట్టి ఆకట్టుకుంది. పెద్దగా స్కిన్ షో చేయకుండానే చూపించాల్సినంత చూపిస్తూ ఆకట్టుకున్న కృతి శెట్టి ఫోటోలు ఎప్పటిలాగే వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అంటూ ఉంటారు. ఈ ఫోటోల్లో మరోసారి కృతి శెట్టి తన అందమైన రూపంతో సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే ఈ ఫోటలతో కృతి శెట్టి మల్లో ఆఫరికొన్ని సినిమార్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ఉప్పెన సినిమాలో బేబమ్మ పాత్రలో కనిపించిన కృతి శెట్టి తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది. అంతలోనే వరుస ఫ్లాప్స్ కారణంగా ఆఫర్లు కోల్పోయింది. ప్రస్తుతం మలయాళం, తమిళ్‌లో చేస్తున్న సినిమాల కారణంగా మరోసారి టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకుంటుందేమో చూడాలి. ఇలాంటి అందమైన ఫోటో షూట్స్ కారణంగా చాలా మంది హీరోయిన్స్ పోయిన ఆఫర్లను సొంతం చేసుకున్నారు. కనుక ఈమె సైతం మళ్లీ టాలీవుడ్ నుంచి పిలుపు రావాలంటే ఇలాంటి అందమైన స్టైలిష్ ఫోటో షూట్స్‌ను షేర్ చేయాల్సిన అవసరం ఉందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

## నానికి రిస్క్ లు అలవాటే కదా..?

ఈ మధ్యనే నిర్మాతగా కోర్ట్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు న్యాచురల్ స్టార్ నాని. ఓ పక్క హీరోగా సక్సెస్ ఫుల్ సినిమాలు అందిస్తూ మరోపక్క నిర్మాతగా కూడా తన అభిరుచికి తగిన సినిమాలు చేస్తుంది. హీరోగా నిర్మాతగా నాని డబుల్ రోల్ పరిశ్రమకు ఎంతో సపోర్ట్ గా ఉంటుంది. సినిమా విషయంలో నాని తీసుకునే కొన్ని నిర్ణయాలు కాస్త సాహసోపేతంగా ఉన్నా అందుకు తగినట్టుగానే ఫలితాలు ఉంటాయి.కోర్ట్ సినిమా ఈ రేంజ్ సక్సెస్ అయ్యింది అంటే అది నాని వల్లే. ఎందుకంటే నాని నిర్మించాడు కాబట్టే ఆ సినిమా ఇంతగా జనాల్లోకి వెళ్లింది. ప్రియదర్శి తప్ప అందులో పెద్దగా తెలిసిన నటులు కూడా లేరు కానీ నాని బ్రాండ్ తో వచ్చిన సినిమా కాబట్టి 50 కోట్ల మార్క్ కలెక్షన్స్ రాబట్టింది. ఇక నిన్నటి దాకా కోర్ట్ పనుల్లో బిజీగా ఉన్న నాని నెక్స్ట్ రిలీజ్ హిట్ 3 మీద ఫోకస్ పెట్టాడు. శైలేష్ కొలను డైరెక్ట్ చేసిన హిట్ థర్డ్ ఫ్రాంచైజ్ సినిమాకు ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. రీసెంట్ గా రిలీజైన ఈ సినిమా టీజర్ అంచనాలు పెంచింది. ఐతే ఈ సినిమా తర్వాత



నాని శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న ప్యారడైజ్ సినిమా విషయంలో మరోసారి రిస్క్ చేస్తున్నట్టు తెలుస్తుంది. నానికి రిస్క్ అలవాటేగా అనుకోవచ్చు.. ఇంతకీ ప్యారడైజ్ విషయంలో నాని ఏం చేస్తున్నాడు అంటే. పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ గా ఒక కొత్త అమ్మాయికి ఛాన్స్ ఇస్తున్నారట.యికి ఛాన్స్ అంటే తెలుగులో కొత్త కానీ ఆల్రెడీ వేరే భాషల్లో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసిన కథానాయికనే తెస్తున్నారట. ప్యారడైజ్ సినిమా నాని కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో వస్తున్న సినిమా. ఈ సినిమా విషయంలో ప్రతి నిర్ణయం సినిమా మీద ఎఫెక్ట్ పడేలా చేస్తుంది. అలాంటిది నాని ఇలా కొత్త హీరోయిన్ తో చేయడం కాస్త రిస్కే అని చెప్పొచ్చు. ఐతే ఆల్రెడీ సౌత్ లో ఉన్న హీరోయిన్స్ అందరితో జత కట్టిన నాని మళ్లీ వాళ్లను రిపీట్ చేయడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తుంది. ఐతే కంటెంట్ మీద నమ్మకంతో సినిమాలు చేసే నాని ఎలాంటి డెసిషన్ తీసుకున్నా నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుంది. మరి ప్యారడైజ్ విషయంలో తన నిర్ణయం ఎలా ఉండబోతుందో చూడాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332